


# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

సంపుటి: 4 సంచిక: 356, పేజీలు - 08

మంగళవారం, మే 20, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati




# రైతులకు ఉచితంగా సోలార్ పంపుసెట్లు

## – "ఇందిర సౌర గిరి జల వికాసం" పథకం ప్రారంభించిన రేవంత్ రెడ్డి

- నల్లమల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక ప్రణాళిక
- రూ.12,600 కోట్లతో గిరిజన సంక్షేమ పనులు
- పోడు భూములను సాగులోకి తెచ్చేందుకు చర్యలు
- అచ్చంపేటను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యం





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** నల్లమల బిడ్డగా ఈ గడ్డపై నుంచి ఇక్కడ నిలబడి మాట్లాడుతుంటే తన గుండె ఉప్పొంగుతోందని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మాచారంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా "ఇందిర సౌర గిరి జల వికాసం" పథకాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. తెలంగాణలో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, పార్టీ నేతలు సహా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అచ్చంపేట నియోజకవర్గాన్ని దేశానికి ఆదర్శంగా నిలిచే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఆ దిశగా అధికారులకు సూచనలు చేశానని చెప్పారు.

2లో..

# శరణార్థులకు భారత్ ధర్మసత్రం కాదు

## – సుప్రీంకోర్టు ఫైర్



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే వాకితి శరణార్థులుగా భారతదేశంలో ఆశ్రయం కల్పించేందుకు దేశమేమీ ధర్మశాల కాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. శ్రీలంకకు చెందిన ఒక వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ కె. వినోద్ చంద్రన్‌లతో కూడిన ఇద్దరు సభ్యుల ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. తనను శరణార్థిగా గుర్తించాలని చేసుకున్న అభ్యర్థనపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు ఆ పిటిషన్‌ను తిరస్కరించింది. ఈ సందర్భంగా వివిధ దేశాల నుంచి వచ్చే శరణార్థులకు ఆశ్రయం ఇచ్చే ధర్మశాల భారత్ కాదని కోర్టు స్పష్టం చేసింది. ఎల్‌టీటీఈతో సంబంధాలు ఉన్నాయనే అనుమానంతో 2015లో

2లో..

# వెనక్కి తగ్గేదేలేదు, గాజాను స్వాధీనం చేసుకుంటాం

## – బెంజిమెన్ నెతన్యాహు సంచలనం



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) గాజా భూభాగాన్ని పూర్తిగా తమ ఆధీనంలోకి తెచ్చుకుంటామని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు ప్రకటించారు. హమాస్‌తో జరుగుతున్న యుద్ధం తీవ్రరూపం దాల్చిన నేపథ్యంలో గాజాలో దాడులను మరింత ఉద్ధృతం చేసినట్లు ఆయన స్పష్టం చేశారు. దౌత్యపరమైన అంశాలను

2లో..

# అరెస్టుల వేళ.. జగన్ వరుస భేటీలు

## – జగన్ 2.0 కోసం కసరత్తు



అమరావతి (ప్రశ్న న్యూస్) వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వరుస భేటీలను నిర్వహిస్తోన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టే దిశగా కార్యాచరణకు సిద్ధమౌతున్నారు. జగన్ 2.0 అంటూ గతంలో ప్రకటించారు జగన్. దీనికి అనుగుణంగా అడుగులు వేస్తోన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసేలా కార్యాచరణ ప్రణాళికను

2లో..

# నీళ్లు లేని ఫైరింజన్లు, ఆక్సిజన్ మాస్కులు లేని సిబ్బంది

## – గుల్జార్‌హౌస్ అగ్ని ప్రమాదంపై కేటీఆర్ వ్యాఖ్యలు

- చార్మినార్ గుల్జార్‌హౌస్ అగ్నిప్రమాద స్థలాన్ని పరిశీలించిన కేటీఆర్
- అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ భద్రతపై లేదని విమర్శ
- మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్
- అగ్నిమాపక వ్యవస్థలో లోపాలున్నాయని, సమీక్షించాలని సూచన
- హెూంమంత్రి హెూదాలో సీఎం రావాలని, బాధితులకు భరోసా ఇవ్వాలన్న కేటీఆర్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) అందాల పోటీల మీద పెట్టే ఖర్చు ప్రజల ప్రాణాలు కాపాడడానికి కూడా పెట్టాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. రాష్ట్ర హెూంశాఖ మంత్రి రేవంత్ రెడ్డి ఘటనా స్థలానికి వచ్చి బాధితులను పరామర్శించాలన్నారు. పాతబస్తీ చార్మినార్‌లోని గుల్జార్ హౌస్ సమీపంలో జరిగిన అగ్ని ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని సోమవారం నాడు కేటీఆర్ పరిశీలించారు. హైదరాబాద్ చరిత్రలోనే అతిపెద్ద అగ్నిప్రమాదం, ఎక్కువ ప్రాణాలు పోయిన దుర్ఘటన ఇదన్నారు. క్షతగాత్రులను, బాధిత కుటుంబసభ్యులను కేటీఆర్ ఓదార్చారు. ప్రభుత్వం అందాల పోటీలపై చూపే శ్రద్ధ, అగ్నిప్రమాదాలు, వాటి నివారణపై పెడితే బాగుండేదన్నారు.

### - రూ.25 లక్షల పరిహారం అందించాలని డిమాండ్

చనిపోయిన తరువాత

2లో..

# చంద్రబాబు ఆకస్మిక తనిఖీలకు డేట్ ఫిక్స్

## – పథకాల అమలు, వివిధ పథకాలపై సమీక్ష



అమరావతి (ప్రశ్న న్యూస్) ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతోంది. జూన్ 12తో కూటమి సర్కార్ ఏడాది పాలన పూర్తి చేసుకోబోతున్న నేపథ్యంలో సీఎం చంద్రబాబు కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇప్పటికే జూన్ 12న పలు కీలక పథకాల ప్రారంభంతో పాటు మరికొన్ని కార్యక్రమాలు చేపట్టాలని టీడీపీ పొలిట్ బ్యూరోలోనే నిర్ణయం తీసుకున్నారు. అదే జూన్ 12 తర్వాత మరో కీలక కార్యక్రమం చేపడతానని చంద్రబాబు ప్రకటించారు.జూన్ 12 తరువాత ఎప్పుడైనా రాష్ట్రంలో ఆకస్మిక తనిఖీలు మొదలు పెడతానని సీఎం చంద్రబాబు ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు, వివిధ ప్రభుత్వ సేవలపై సచివాలయంలో సమీక్ష చేసిన సీఎం ఈ నిర్ణయం వెల్లడించారు. ప్రతివారం నాలుగు శాఖల పరిధిలో పథకాలు, సేవలపై ప్రజలనుంచి వచ్చే ఫీడ్ బ్యాక్‌ను సమీక్షిస్తున్న సీఎం రేషన్, దీపం, ఎపిఎస్ఆర్టీసీ, పంచాయతీ సేవలపై వెల్లడైన ప్రజాభిప్రాయాలను పరిశీలించారు. ఈ శాఖల పరిధిలో అమలు అవుతున్న ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రజల నుంచి ఐవిఆర్ఎస్, క్యూ ఆర్ కోడ్ ద్వారా ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావొస్తుందని,

2లో..

# అందాల పోటీలకు రూ. 300 కోట్లు.. పుష్కరాలకు రూ. 35 కోట్లేనా?

## – బండి సంజయ్ విమర్శలు



కాళేశ్వరం (ప్రశ్న న్యూస్) పన్నెండేళ్లకు ఒకసారి వచ్చే పుష్కరాల్లో స్నానం చేయడం ఎంతో సంతోషాన్నిచ్చిందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. సరస్వతీ నది పుష్కరాల సందర్భంగా కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద పవిత్ర స్నానం ఆచరించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇంత పెద్ద పుష్కర పండుగకు రాష్ట్ర ప్రభుత్వం కేవలం రూ. 35 కోట్లు మాత్రమే విడుదల చేయడం

2లో..

# రాష్ట్రంలో ఉగ్రవాద కదలికలపై అప్రమత్తత అవసరం

## – సీఎస్, డీజీపీలకు పవన్ కల్యాణ్ లేఖ



అమరావతి (ప్రశ్న న్యూస్) జాతీయ భద్రతను దృష్టిలో ఉంచుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఉగ్రవాద కదలికలు, వారి సానుభూతిపరుల జాడలపై అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పోలీస్ శాఖ, పరిపాలనా శాఖలకు సూచించారు. ఈ మేరకు పలు సూచనలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికీ, రాష్ట్ర డీజీపీకి లేఖలు రాశారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత అనుక్షణం

2లో..

# రేవంత్ రెడ్డిని వజ్రంతో పోల్చిన భట్టి

- రేవంత్ రెడ్డిపై భట్టి విక్రమార్క ప్రశంసలు
- రేవంత్ ఆలోచనలు చాలా గొప్పవని కితాబు



అమ్రాబాద్ (ప్రశ్న న్యూస్) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రశంసల వర్షం కురిపించారు. సీఎం రేవంత్ రెడ్డి ఒక వజ్రం లాంటి వారని, ఆయన హృదయంలోంచి వచ్చిన ఆలోచనే 'ఇందిర సౌర గిరి జల వికాసం' పథకమని భట్టి కొనియాడారు. నాగర్‌కర్నూల్ జిల్లా మన్ననూరు ఐటీడీఏ పరిధిలోని అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ పథకాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ, "దేశ చరిత్రలోనే ఇదొక గొప్ప కార్యక్రమం. జల్, జంగల్, జమీన్, భూమి కోసం, భుక్తి కోసం జరిగిన పోరాటాల నినాదాలను ఈ ప్రభుత్వం చట్టంగా మారుస్తోంది. ఇలాంటి ప్రభుత్వంలో భాగస్వామిని కావడం నా జన్మ ధన్యమైంది" అంటూ భావోద్వేగానికి గురయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలు చాలా గొప్పవని, వజ్రం లాంటి ఆయన మనసులోంచి ఈ పథకం పుట్టిందని పేర్కొన్నారు. ఒకప్పుడు భూమి కోసం ఈ గడ్డపై ఎన్నో పోరాటాలు జరిగాయని గుర్తుచేశారు."ఈ రోజు దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు. అటవీ సంపద ఫలాలు పూర్తిగా గిరిజనులకే దక్కాలి. నల్లమల డిక్లరేషన్ ద్వారా గిరిజన కుటుంబాలు మరింత అభివృద్ధి చెందుతాయి. వారికి కేవలం భూములే కాకుండా, వాటిని సాగు యోగ్యం చేసుకునేందుకు అవసరమైన నిధులను కూడా అందిస్తున్నాం" అని భట్టి వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పైసాను ప్రజల కోసమే ఖర్చు చేస్తుందని, నిరంతరం ప్రజా సంక్షేమం కోసమే పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు.గిరిజనులు ఆత్మగౌరవంతో జీవించాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని, అందుకోసమే ఈ కార్యక్రమాన్ని

2లో..

# పాక్ అనుకూల ప్రచారానికి ఆదేశాలు

## – విచారణలో విస్తుపోయి విషయాలు



2లో..

# ఈ ప్రమాద ఘటన ఒక గుణపాఠం కావాలి

## – గుల్జార్‌హౌస్ అగ్ని ప్రమాదంపై రంగనాథ్ కీలక వ్యాఖ్యలు

- 17 మంది మృతి పట్ల తీవ్ర విచారం
- పాత భవనాల్లో భద్రతా నిబంధనల ఉల్లంఘనే కారణమని వెల్లడి
- తనిఖీలు కొరవడటం వల్లే భారీ నష్టం జరిగిందని అభిప్రాయం




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ నగరంలోని పాతబస్తీ గుల్జార్ హౌస్ సమీపంలో ఒక పురాతన భవనంలో నిన్న సంభవించిన ఘోర అగ్నిప్రమాదం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ దుర్ఘటనలో 17 మంది అగ్నికి ఆహుతైన నేపథ్యంలో,

2లో..

# బెంగళూరులో వర్ష బీభత్సం

## – మూడుకు చేరిన మృతుల సంఖ్య



2లో..

బెంగళూరు (ప్రశ్న న్యూస్) బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం మరింత బలపడింది. అల్పపీడనంగా మారింది. తీరం వైపు తరుముకొస్తోంది. దీని ప్రభావంతో ఏపీ, కర్ణాటక, తమిళనాడుల్లో భారీ వర్షాలు పడుతున్నాయి. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు

# శరణార్థులకు భారత్ ధర్మసత్రం కాదు

అరెస్ట్ అయిన ఆ వ్యక్తి తన ప్రాణాలకు శ్రీలంకలో ముప్పు ఉందని పేర్కొన్నాడు. అదే సమయంలో తన భార్య పిల్లలు ఇక్కడే స్థిరపడ్డారని కూడా కోర్టుకు విన్నవించాడు. అయితే భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు కేవలం భారతీయ పౌరులకు మాత్రమే వర్తిస్తాయని పిటిషనర్ చట్ట ప్రకారమే నిర్బంధించబడ్డాడని కోర్టు తేల్చింది. ఒకవేళ ప్రాణాలకు ముప్పు ఉంటే వేరే దేశానికి వెళ్లాలని సూచించింది. శ్రీలంకలో ఒకప్పుడు యాక్టివ్‌గా ఉన్న ఉగ్రవాద సంస్థ లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలం (ఎల్‌టీటీఈ)తో సంబంధాలున్నాయనే అనుమానంతో ఒక శ్రీలంకకు చెందిన ఆ వ్యక్తిని 2015లో అరెస్ట్ చేశారు. అతడిని చట్టవిరుద్ధ కార్యకలాపాల (నివారణ) చట్టం కింద 2018లో దోషిగా తేల్చిన ట్రయల్ కోర్టు 10 ఏళ్ల జైలు శిక్ష విధించింది. అయితే ఆ శిక్షను 7 ఏళ్లకు తగ్గిస్తూ 2022లో మద్రాస్ హైకోర్టు తీర్పునిచ్చింది. అయితే శిక్ష పూర్తి అయిన తర్వాత దేశం విడిచి వెళ్లాలని, బహిష్కరణకు ముందు శరణార్థి శిబిరంలో ఉండాలని ఆదేశించింది. శ్రీలంక తమిళుడైన ఆ వ్యక్తి తాను వీసా పొందిన తర్వాతే భారత్‌కు వచ్చానని సుప్రీంకోర్టుకు విన్నవించాడు. అదే సమయంలో తన స్వదేశంలో తన ప్రాణాలకు ముప్పు ఉందని పేర్కొన్నాడు. తన భార్య, పిల్లలు ప్రస్తుతం భారత్‌లోనే స్థిరపడ్డారని దాదాపు 3 సంవత్సరాలుగా నిర్బంధంలో ఉన్నానని, బహిష్కరణ ప్రక్రియ ఇంకా ప్రారంభం కాలేదని కూడా కోర్టుకు తెలిపాడు. పిటిషనర్ వాదనలు విన్న జస్టిస్ దీపాంకర్ దత్తా ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే శరణార్థులను భారతదేశం ఆదరించాలా అని ప్రశ్నించారు. ఇప్పటికే 140 కోట్ల మందితో భారత్ ఇబ్బందులు పడుతోందని అలాంటి సమయంలో విదేశీయులను ఆదరించడానికి ఇదేమీ ధర్మశాల కాదని తేల్చి చెప్పారు. ఇక భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 (జీవితం, వ్యక్తిగత స్వేచ్ఛ) ఆర్టికల్ 19 (వాక్, సంచలన స్వేచ్ఛతో సహా ప్రాథమిక హక్కులు) కింద పిటిషనర్ తరపు లాయర్ వాదించారు. అయితే పిటిషనర్ చట్ట ప్రకారం అదుపులోకి తీసుకోబడినందున అతని నిర్బంధం ఆర్టికల్ 21ని ఉల్లంఘించదని కోర్టు తేల్చి చెప్పింది. మరోవైపు ఆర్టికల్ 19 భారతీయ పౌరులకు మాత్రమే అమలు అవుతుందని స్పష్టం చేసింది. భారత్‌లో స్థిరపడేందుకు ఏం హక్కు ఉందని ఈ సందర్భంగా కోర్టు పిటిషనర్‌ను ప్రశ్నించింది. ఇక పిటిషనర్‌కు శ్రీలంకలో ప్రాణాలకు ముప్పు ఉంటే మరొక దేశానికి వెళ్లాలని సూచించింది.

# వెనక్కి తగ్గేదేలేదు, గాజాను స్వాధీనం చేసుకుంటాం

పరిగణనలోకి తీసుకుని, గాజాలో ఆకలి చావులను నివారించాల్సిన అవసరం ఉందని కూడా తాము గుర్తించామని నెతన్యాహు తెలిపారు. “మా పోరాటం చాలా తీవ్రంగా సాగుతోంది. మేము పురోగతి సాధిస్తున్నాం. ఆ ప్రాంతం మొత్తాన్ని నియంత్రణలోకి తీసుకుంటాం. ఇందులో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు. విజయం సాధించాలంటే, మమ్మల్ని ఎవరూ అడ్డుకోలేరనే విధంగా వ్యవహరించాలి” అని నెతన్యాహు టెలిగ్రామ్ వేదికగా పోస్ట్ చేసిన వీడియోలో పేర్కొన్నారు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని పొడిగించేందుకు హమాస్ అంగీకరించకపోవడం వల్లే దాడులను తీవ్రతరం చేశామని నెతన్యాహు గతంలో వెల్లడించిన విషయం తెలిసిందే. శనివారం అర్ధరాత్రి సమయంలో నిరాశ్రయులకు ఆశ్రయం కల్పిస్తున్న నివాసాలు, శిబిరాలపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు జరిపింది. ఈ దాడుల్లో ఖాన్‌యూనిస్‌లో 29 మంది, ఉత్తర గాజాలో 48 మంది, జబాలియాలోని శరణార్థి శిబిరంలో 26 మంది మరణించారని, మొత్తం మృతుల సంఖ్య 103కు చేరిందని స్థానిక ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఇదిలా ఉండగా, గాజాలోని రెండో అతిపెద్ద నగరమైన ఖాన్‌యూనిస్‌తో పాటు సమీప ప్రాంతాలను వెంటనే ఖాళీ చేయాలని స్థానిక ప్రజలను ఇజ్రాయెల్ సైన్యం ఆదేశించింది. ఈ ప్రాంతాలను ప్రమాదకరమైన పోరాట క్షేత్రాలుగా పరిగణిస్తున్నట్లు పేర్కొంది.

# అరెస్టుల వేళ.. జగన్ వరుస భేటీలు

రూపొందించుకుంటోన్నారు. క్యాడర్‌లో ఊపు తెచ్చే నిర్ణయాలను తీసుకుంటోన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎదురైన ఘోర పరాజయం నుంచి వేగంగా కోలుకున్న జగన్ నూతనోత్తేజాన్ని నింపేలా 2.0ను సిద్ధం చేస్తోన్నారు. ఇప్పటికే పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ, జిల్లా అధ్యక్షులతో సమావేశం అయ్యారాయన. రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. పార్టీ భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికపై దిశానిర్దేశం చేశారు. చంద్రబాబు- పవన్ కల్యాణ్ ప్రభుత్వ వైఫల్యాలు, సూపర్ సిక్స్ హామీల అమలులో విఫలం కావడం వంటి అంశాలను మరింత ఉధృతంగా జనంలోకి తీసుకెళ్లాలంటూ సూచించారు అప్పట్లో. అదే సమయంలో ఏపీ మద్యం కుంభకోణం కేసులో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటోన్నాయి. ఈ కేసులో ఆరోపణలు, విచారణను ఎదుర్కొంటోన్న మాజీ ఐఏఎస్ అధికారి కే ధనంజయ రెడ్డి, పీ కృష్ణమోహన్ రెడ్డి అరెస్ట్ అయ్యారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ధనంజయ రెడ్డి సీఎంఓ కార్యదర్శిగా, కృష్ణమోహన్ రెడ్డి జగన్ కు ఓఎస్డీగా పని చేశారు. ఇప్పుడు వీరిద్దరూ అరెస్ట్ కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. వైఎస్ఆర్సీపీ ప్రభుత్వ హయాంలో జరిగినట్లుగా చెబుతోన్న మద్యం కుంభకోణం కేసులో వీరిద్దరూ విచారణను ఎదుర్కొంటోన్నారు. ఈ కేసులో వీరిద్దరూ ఏ31, ఏ32గా ఉన్నారు. ఇదే కేసులో కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, బాలాజీ గోవిందప్ప అరెస్ట్ అయ్యారు. ఇప్పుడు ధనంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి అరెస్ట్ కావడం చర్చనీయాంశమైంది. ఈ పరిస్థితుల మధ్య తాజాగా వైఎస్ జగన్ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో భేటీ కానున్నారు.

తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఈ భేటీ ఏర్పాటైంది. కోనసీమ జిల్లా రామచంద్రాపురం మున్సిపాలిటీ, పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీపురం మున్సిపాలిటీ, శ్రీ సత్యసాయి పుట్టపర్తి జిల్లా రామగిరి మండలం, గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) కార్పొరేటర్లతో సమావేశం కానున్నారు. ఈ సమావేశానికి ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, మున్సిపల్ ఛైర్ పర్సన్లు, మున్సిపల్ వైస్ ఛైర్ పర్సన్లు, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, కార్పొరేటర్లను ఆహ్వానించారు. వీరితో పాటు ఆయా జిల్లాలకు సంబంధించిన పార్టీ ముఖ్య నాయకులు కూడా హాజరు కానున్నారు. ఎన్నికల సమయంలో టీడీపీ కూటమి ఇచ్చిన హామీల అమలును నిలదీసేలా యాక్షన్ ప్లాన్‌ను రూపొందించడంపై దిశానిర్దేశం చేయనున్నారు. ఎన్నికల ప్రచార సమయంలో సంపద సృష్టిస్తానని చెప్పి, అధికారంలోకి వచ్చిన తరువాత సంపద సృష్టించే చిట్కాలను తన చెవిలో చెప్పాలంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలను అడుగుతున్నాడంటూ గతంలో వైఎస్ జగన్ విమర్శించిన విషయం తెలిసిందే. ఎన్నికల సమయంలో టీడీపీ- జనసేన- బీజేపీ కూటమి లేనిపోని అపోహలు, అనుమానాలను సృష్టించిందని, దీనివల్ల కొన్ని వర్గాలు తమకు దూరం అయ్యారని జగన్ భావిస్తోన్నారు. వాళ్లందరిని కూడా మళ్లీ పార్టీ వైపు ఆకర్షితులను చేసేలా కార్యాచరణ ప్రణాళిక ఉండాలని అభిప్రాయపడుతున్నారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లే విషయంలో జిల్లా అధ్యక్షులు కీలక పాత్ర పోషించాల్సి రావడం, జిల్లా స్థాయిలో జరుగుతున్న అన్యాయాలను ఎండగట్టడం, అవినీతి, దౌర్జన్యం, ఇతర అక్రమాలపై నిరంతరం స్పందించడం, ప్రజలకు అందుబాటులో ఉండేలా జిల్లా అధ్యక్షులకు జగన్ దిశానిర్దేశం చేస్తారని తెలుస్తోంది.

# నీళ్లు లేని ఫైరింజన్లు, ఆక్సిజన్ మాస్కులు లేని సిబ్బంది

ఏదో రూ.5 లక్షలు ఇచ్చి చేతులు దులుపుకోవడం కాదు, ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గుల్జార్ హౌస్ అగ్ని ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ.5 లక్షలు కాదు రూ.25 లక్షల నష్ట పరిహారం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఎప్పటినుంచో వ్యాపారి కుటుంబం అక్కడే నివాసం ఉంటోంది. దురదృష్టవశాత్తూ అగ్నిప్రమాదం జరిగి, ఒకే కుటుంబంలో ఏకంగా 17 మంది చనిపోవడంపై విచారం వ్యక్తం చేశారు. వారు జీవనోపాధికి దోహద పడాలంటే భారీ పరిహారం అందించి ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కుటుంబంలో జరిగిన విషాదం, మరో కుటుంబానికి జరగకుండా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.

### - ప్రమాదాలు జరిగితే సాయం చేసే పరికరాలు అవసరం

హైదరాబాద్ లోనే కాదు జిల్లాల్లోనూ రోడ్డు ప్రమాదాలు, అగ్నిప్రమాదాలు జరిగిన సమయంలో తక్షణం వారికి వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి కేటీఆర్ సూచించారు. ఇంత పెద్ద అగ్ని ప్రమాదం జరిగినప్పుడు అంబులెన్స్‌లో ఆక్సిజన్ మాస్క్ లేకుండా, ఫైర్ ఇంజన్‌లో నీళ్ళు లేకుండా ఘటనా స్థలానికి రావడం వల్లనే మా కుటుంబ సభ్యులను కోల్పోయామని బాధితులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారని కేటీఆర్ గుర్తుచేశారు. అగ్నిప్రమాదం జరిగిందని సమాచారం తెలియగానే అవసరమైన పరికరాలు లేకుండా అంబులెన్స్, అరకొర నీళ్లతో ఫైరింజన్లు వస్తే ఏం లాభమన్నారు.

ఆ కుటుంబంలో 17 మంది చనిపోయినా వారు ఎలాంటి రాజకీయాలు చేయడం లేదని, తమకు చుట్టుపక్కల వారు సాయం చేశారని మరో కుటుంబానికి ఈ గతి పట్టకుండా చూడాలని మాత్రమే బాధిత కుటుంబం చెప్పిన విషయాన్ని తెలంగాణ ప్రభుత్వం గుర్తించాలన్నారు. పక్కనే పోలీస్ స్టేషన్ ఉంటే అక్కడ నుండి ఇద్దరు పోలీసులు మాత్రమే వచ్చారు అంటూ బాధిత మహిళ తన గోడు కేటీఆర్‌కు వెళ్లబోసుకున్నారు. నిర్లక్ష్యం కారణంగానే వారి ప్రాణాలు దక్కలేదని, ఆక్సిజన్ మాస్కులు ఉంటే కొందరైనా బతికేవారని అన్నారు.

# చంద్రబాబు ఆకస్మిక తనిఖీలకు డేట్ ఫిక్స్

అన్ని శాఖల్లో ప్రభుత్వ పనితీరు, ప్రజా సేవల విషయంలో పూర్తి సంతృప్తి కనిపించాలని సిఎం తెలిపారు. కొన్ని శాఖల్లో మార్పు వచ్చిందని, అయితే ఆర్టీసీ వంటి చోట్ల ఇంకా సేవల్లో నాణ్యత పెరగాల్సి ఉందన్నారు. దీపం 2 పథకం ద్వారా లబ్ధిదారులకు ఏడాదికి ఇచ్చే 3 సిలిండర్ల సబ్సిడీ మొత్తాన్ని ఒకేసారి ముందే లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తామన్నారు. లబ్ధిదారులు తమకు కావాల్సినప్పుడు దీపం పథకం కింద సిలిండర్ పొందవచ్చన్నారు. అయితే వారికి మూడు సిలిండర్లకు ఇచ్చే మొత్తాన్ని ప్రభుత్వం ముందుగానే చెల్లిస్తుందన్నారు. దీపం పథకం లబ్ధిదారుల నుంచి ఏజెన్సీ వాళ్లు కానీ, ఇతర స్థాయిల్లో గాని ఎక్కడా డబ్బులు అదనంగా వసూలు చేసే పరిస్థితి ఉండకూడదన్నారు. మీరు ఈ నెల రేషన్ సరుకులు తీసుకున్నారా అని ప్రశ్నించగా 74 శాతం మంది అవునని, వాటి నాణ్యతపై ఎలా ఉంది అంటే బాగుందని 76 శాతం మంది చెప్పారని చంద్రబాబు తెలిపారు. రేషన్ పంపిణీలో, నాణ్యతపై ప్రజల సంతృప్తిలో పశ్చిమ గోదావరి జిల్లా ప్రథమ స్థానంలో ఉందని, అదే విధంగా గ్యాస్ డెలివరీ సమయంలో డబ్బులు డిమాండ్ చేస్తున్నారా... అనే అంశంలో 62 శాతం మంది లేదు అని చెప్పారని చంద్రబాబు తెలిపారు. పలు చోట్ల ఈ విషయంలో సమస్య ఉందని, నేరుగా వారి ఖాతాల్లో ముందుగానే డబ్బులు వేయడం ద్వారా ఈ సమస్యకు పరిష్కారం చూపాలన్నారు. ఆర్టీసీ సేవల విషయంలో ప్రయాణికుల నుంచి ఆశించిన స్థాయిలో సంతృప్తి వ్యక్తం కాలేదని, ఈ విషయంలో అధికారులు మరింత ప్రభావవంతంగా పనిచేయాలని సిఎం ఆదేశించారు. బస్టాండ్‌లలో తాగునీటి సౌకర్యం, టాయిలెట్ల నిర్వహణ విషయంలో ప్రయాణికుల నుంచి అసంతృప్తి వస్తోందన్నారు. తాగునీటిపై 44 శాతం, టాయిలెట్లపై 55 శాతం మంది అసంతృప్తిగా ఉన్నారన్నారు. ఇంటి నంచి చెత్త సేకరణ జరుగుతుందా అనే ప్రశ్నకు 60 శాతం మంది అవుననే చెప్పారని, గతంతో పోల్చుకుంటే గ్రామీణ ప్రాంతాల్లో చెత్త సేకరణ మెరుగైందన్నారు. రానున్న రోజుల్లో డ్వాక్రా మహిళలకు తడిచెత్త నిర్వహణ బాధ్యత అప్పగించి, కంపోస్ట్ తయారీ చేపడతామని సిఎం అన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రస్తుతం 325 సేవలు అందుతున్నాయని, మన మిత్ర ద్వారా వాట్సాప్ సేవలు అందుబాటులోకి వచ్చిన తరువాత ఇప్పటి వరకు 45 లక్షల మంది ఈ సేవలను విజయవంతంగా వినియోగించుకున్నారని తెలిపారు. జూన్ 12వ తేదీ నాటికి 500 సేవలు అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. దీనికి సంబంధించి కసరత్తు జరుగుతోందని తెలిపారు. అదే విధంగా ప్రభుత్వ ప్రతిపాదిత డ్రోన్ సిటీ, ఓర్వకల్ ఇండస్ట్రియల్ నోడ్‌లో 300 ఎకరాల్లో ఏర్పాటు కానుందన్నారు. ఇందులో మొదటి దశ 116 ఎకరాల్లో నెలకొల్పుతున్నారు. దీనిలో 38 సంస్థలు భాగస్వాములు అయ్యేందుకు ఆసక్తి చూపించాయని, ఇప్పటికే ఈ ప్రాజెక్టుకు సంబంధించి డిపిఆర్ సిద్ధం కాగా, టెండర్ల ప్రక్రియ జూన్ 12 నాటికి పూర్తి అవుతుందన్నారు.

# రేవంత్ రెడ్డిని వజ్రంతో పోల్చిన భట్టి

తీసుకొచ్చామని భట్టి తెలిపారు. ప్రభుత్వంపై కొందరు పనిగట్టుకుని చేస్తున్న అనవసర విమర్శలను కుట్రలుగానే పరిగణిస్తామని అన్నారు. “సంపదను సృష్టిస్తాం, సృష్టించిన సంపదను పేదలకు పంచుతాం. ఇదే మా నినాదం” అని భట్టి విక్రమార్క పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు, పెద్ద సంఖ్యలో గిరిజనులు పాల్గొన్నారు.

# పాక్ అనుకూల ప్రచారానికి ఆదేశాలు

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) హర్యానాకు చెందిన యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా పాకిస్థాన్‌కు గూఢచర్యం చేసిందన్న ఆరోపణలపై అరెస్టయిన విషయం విదితమే. ఈ కేసుకు సంబంధించి పోలీసుల విచారణలో పలు కీలకమైన, ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. విచారణ సమయంలో జ్యోతి ముఖంలో ఎలాంటి పశ్చాత్తాపం గానీ, తాను చేసిన తప్పునకు బాధపడుతున్న ఛాయలు గానీ కనిపించలేదని సంబంధిత వర్గాలు తెలిపినట్లు ఓ మీడియా సంస్థ ప్రచురించిన కథనం పేర్కొంది. అంతేకాకుండా, తాను కేవలం తన వాక్ స్వాతంత్ర్యాన్ని మాత్రమే వినియోగించుకుంటున్నానని ఆమె దర్యాప్తు అధికారులతో చెప్పినట్లు సమాచారం. పాకిస్థాన్‌కు అనుకూలంగా ప్రచారం విస్తృతంగా వ్యాప్తి చేయాలని జ్యోతి మల్హోత్రాకు స్పష్టమైన ఆదేశాలు వచ్చాయని, ఇది ఒక సరికొత్త తరహా యుద్ధమని కూడా దర్యాప్తు వర్గాలు తెలిపాయి. ఇటీవల పహల్గామ్ ఉగ్రదాడి జరిగిన తర్వాత, జ్యోతి తన యూట్యూబ్ ఛానెల్‌లో ఒక వీడియోను పోస్ట్ చేసింది. ఆ దాడి ఘటనకు ఏ ఒక్క పాకిస్థాన్ పౌరుడు కూడా బాధ్యుడు కాదని ఆమె అందులో పేర్కొన్నట్లు సమాచారం. జ్యోతితో సన్నిహితంగా ఉన్న కొందరు పాకిస్థానీయులు ఆమెకు మరికొన్ని అదనపు పనులు కూడా అప్పగించినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ కోణంలో కూడా అధికారులు విచారణ ముమ్మరం చేశారు. గతవారం హర్యానా పోలీసులు జ్యోతి మల్హోత్రాను గూఢచర్యం ఆరోపణల కింద అరెస్టు చేశారు. అప్పటినుంచి ఆమె గురించి అనేక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. పహల్గామ్ దాడి జరగడానికి ముందు ఆమె పలుమార్లు పాకిస్థాన్‌లో పర్యటించినట్లు, ఒకసారి చైనాకు కూడా వెళ్లి వచ్చినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ముఖ్యంగా, ‘ఆపరేషన్ సిందూర్’ అనంతరం సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సమయంలో, జ్యోతి ఢిల్లీలోని పాకిస్థాన్ రాయబార కార్యాలయంలో పనిచేస్తున్న డానిష్ అనే అధికారితో నిరంతరం టచ్‌లో ఉన్నట్లు పోలీసులు నిర్ధారించారు. డానిష్ ఆమెను ఉద్దేశపూర్వకంగా ట్రాప్ చేసి, తమ కార్యకలాపాలకు వాడుకున్నట్లు గుర్తించారు. పహల్గామ్ ఘటన జరగడానికి కొద్ది రోజుల ముందు జ్యోతి ఆ ప్రాంతానికి వెళ్లిందని, అక్కడ పలు వీడియోలు చిత్రీకరించిందని కూడా పోలీసులకు సమాచారం అందింది. ఈ సమాచారాన్ని ఆమె పాకిస్థాన్ ఏజెంట్లకు చేరవేసి ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. ఈ అంశంపై పోలీసులు మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ట్రావెల్ బ్లాగర్‌గా, యూట్యూబర్‌గా పేరున్న జ్యోతి మల్హోత్రా ‘ట్రావెల్ విత్ జో’ అనే పేరుతో ఒక యూట్యూబ్ ఛానెల్‌ను నిర్వహిస్తోంది. ఇప్పటికే ఆమె ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను కూడా భారత్‌లో అధికారులు నిలిపివేశారు.

# అందాల పోటీలకు రూ. 300 కోట్లు.. పుష్కరాలకు రూ. 35 కోట్లేనా?

ఏర్పాట్లకు ఏమాత్రం సరిపోదని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్‌లో జరిగిన కుంభమేళాకు కోట్లాది మంది భక్తులు వస్తే, అక్కడి బీజేపీ ప్రభుత్వం తగినన్ని నిధులు కేటాయించి ఘనంగా నిర్వహించిందని బండి సంజయ్ గుర్తుచేశారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చి ఉంటే, పుష్కరాలను కుంభమేళా తరహాలో కోట్లాది మంది భక్తులను తరలించి ఎంతో వైభవంగా నిర్వహించేవాళ్లమని ఆయన వ్యాఖ్యానించారు. “అందాల పోటీలకు రూ. 300 కోట్లు కేటాయించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు రూ.35 కోట్లు కేటాయించడం ఎంతవరకు సమంజసం?” అని ఆయన ప్రశ్నించారు. పుష్కరాలను కేవలం ఈ ప్రాంతానికే పరిమితం చేయడం సరైన పద్ధతి కాదని, వచ్చే పుష్కరాలకైనా ఎక్కువ బడ్జెట్ కేటాయించి ఘనంగా నిర్వహించాలని సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోవడంతో ఈ ప్రాంతానికి చెడ్డపేరు వచ్చిందని, కనీసం ఈ పుష్కరాల ద్వారానైనా మంచి పేరు రావాలని ఆశిస్తున్నట్లు తెలిపారు.

# బెంగళూరులో వర్ష బీభత్సం

కురుస్తోన్నాయి. సిలికాన్ సిటీ బెంగళూరుపై దీని ప్రభావం అధికంగా కనిపించింది. నాలుగైదు రోజులుగా ప్రతి సాయంత్రం పూటా ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు బెంగళూరును పలకరిస్తోన్నాయి. ఆదివారం దీని తీవ్రత మరింత పెరిగింది. సాయంత్రం మొదలైన భారీ వర్షం రాత్రంతా కుండపోతగా కురిసింది. ఈ వర్ష బీభత్సం దెబ్బకు కరెంటు షాక్ తగిలి ఇద్దరు, గోడ కూలి మరొకరు చనిపోయారు. దీని దెబ్బకు పలు ప్రాంతాలు జలమయం అయ్యాయి. రోడ్లపై వర్షపునీరు పోటెత్తింది. వాహనాల రాకపోకలు స్తంభించిపోయాయి. బలమైన ఈదురుగాలులకు అనేక చోట్ల చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. మే నెలలో ఈ స్థాయిలో అతి భారీ వర్షపాతం నమోదు కావడం 10 సంవత్సరాల తరువాత ఇదే తొలిసారి. ఈ తెల్లవారుజామున 6 గంటల వరకు బెంగళూరు దక్షిణ ప్రాంతంలోని కెంగేరిలో అత్యధిక వర్షపాతం నమోదైంది. ఒక్క రాత్రిలో 132 మిల్లీ మీటర్ల వర్షం కురిసిందిక్కడ. చామరాజనగర- 130, ఎన్ఎండీసీ క్యాంపస్- 125.8, సోమశెట్టిహళ్లి- 119.5, మాదనాయకనహళ్లి-116.5, యలహంక చౌడేశ్వరి- 103.5 మిల్లీ మీటర్ల మేర వర్షం కురిసింది. కొడిగేహళ్లి- 100, కోరమంగళ- 96, హెచ్ఏఎల్- 93, మార్థహళ్లి- 92, రాజరాజేశ్వరి నగర- 80, హెచ్ఎస్ఆర్ లే అవుట్- 73 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. హంపీనగర, కాటన్ పేట్, అంజనాపుర, బాగలకుంటె, జక్కూరు, హెురమావు, శెట్టిహళ్లి, విశ్వేశ్వరపురా, విద్యాపీఠ, హెమ్మిగెపురా, సిల్క్ బోర్డ్ ప్రాంతాలన్నీ నీట మునిగాయి. ఈ వర్షాల దెబ్బ ఏ స్థాయిలో ఉందంటే- దేశంలో అతిపెద్ద ఐటీ హబ్ అయిన మాన్యత టెక్ పార్క్ నీట మునిగిపోయింది. 300 ఎకరాల్లో విస్తరించిన టెక్ పార్క్ ఇది. దాదాపుగా అన్ని ఐటీ కంపెనీల కార్యాలయాలు ఇక్కడ తమ కార్యకలాపాలను కొనసాగిస్తోన్నాయి.

ఆయా సంస్థల్లో వేలాదిమంది ఉద్యోగులు పని చేస్తుంటారు. అత్యంత రద్దీ మార్గాల్లో ఒకటైన హెబ్బాళ- కృష్ణరాజపురం రూట్‌లో ఉంటుందీ పార్క్. అలాంటి టెక్ పార్క్ ప్రాంగణంలోకి వర్షపునీరు పోటెత్తింది. సోమవారం కావడం వల్ల మాన్యత టెక్ పార్క్ లో ఉండే ఐటీ కార్యాలయాలన్నీ కూడా తెరచుకోవాల్సి ఉంది. వర్షపునీరు నిలిచిపోవడం వల్ల ఉద్యోగులకు కొన్ని సంస్థలు వర్క్ ఫ్రమ్ హెూమ్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈజీపురాలో ఇళ్లల్లోకి వర్షపునీరు ప్రవేశించింది. హెబ్బార్ అండర్ పాస్ లో వరదనీరు పోటెత్తడంతో ఈ మార్గంలో వాహనాల రాకపోకలు స్తంభించాయి. శాంతినగర బీఎంటీసీ బస్ డిపోలో మోకాలి లోతు వర్షపు నిలిచింది. ఫలితంగా బస్సులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి.

# రాష్ట్రంలో ఉగ్రవాద కదలికలపై అప్రమత్తత అవసరం

అప్రమత్తంగా ఉండాల్సిన తరుణం వచ్చిందనీ, దీనిపై సంబంధిత శాఖలతో సమన్వయం అవసరమని చెప్పారు. విజయనగరంలో ఒక యువకుడికి ఐఎస్ తో సంబంధాలున్నాయని, పేలుళ్లకు కుట్ర పన్నిన విషయాన్ని తెలుగు రాష్ట్రాల నిఘా వర్గాలు గుర్తించి అరెస్టు చేసిన క్రమంలో మన రాష్ట్ర పోలీసులు మరింత కట్టుదిట్టమైన చర్యలకు ఉపక్రమించాలని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఉగ్రవాద సానుభూతిపరులు, స్లీపర్ సెల్స్, అక్రమ వలసదారులు, రోహింగ్యాల ఉనికిపై, అలాంటివారి కదలికలపైనా అన్ని జిల్లాల అధికారులు తక్షణం అప్రమత్తమై, ఎక్కడైనా ఉగ్ర నీడలు, వారి జాడలు కనిపిస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి సమగ్ర విచారణ చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా తీర ప్రాంత జిల్లాల పరిధిలో ఈ తరహా కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్రంలో సుదీర్ఘమైన సముద్ర తీరం ఉంది. కాబట్టి తీర ప్రాంత నిఘా, తీర ప్రాంత రక్షణపై ప్రత్యేక దృష్టి అవసరం అని ఆ లేఖలో పేర్కొన్నారు. పహల్గామ్ ఉగ్ర దాడులు, తదనంతర పరిణామాలతో దేశ అంతర్గత భద్రతపై తగిన జాగ్రత్తలు తీసుకునే విషయంలో రాష్ట్రంలోని అక్రమ వలసదారులు, ఉగ్రవాద సానుభూతిపరులపై ఇప్పటి వరకూ ప్రభుత్వం వద్ద ఉన్న సమాచారాన్ని అనుసరించి మరింత లోతుగా విచారణ చేపట్టాలని కోరారు. గతంలో రాష్ట్రంలో ఏవైనా ఉగ్ర కార్యకలాపాల్లో పాల్గొన్న వారిపై పూర్తి స్థాయి అప్రమత్తత అవసరం అని.. ఉత్తరాంధ్ర, గోదావరి, మన్యం జిల్లాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. స్లీపర్ సెల్స్, తీవ్రవాద సానుభూతిపరుల ఉనికిని గుర్తించేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. అనుమానాస్పద కార్యకలాపాలపై నిఘా ఉంచి తక్షణం తీసుకోవాల్సిన చర్యలపై ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని పవన్ తన లేఖలో తెలిపారు. తన లేఖలో రోహింగ్యాలపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. గుంటూరుతోపాటు ఇతర జిల్లాల్లోనూ రోహింగ్యాల ఉనికిపై సమగ్ర దర్యాప్తు జరపాలని కోరారు. వీరిలో కొందరికి రేషన్, ఆధార్, ఓటర్ కార్డులు ఉన్నాయనే సమాచారం వస్తోందని ఇది ఆందోళనకర పరిణామం అని తెలిపారు. ఈ క్రమంలో కొన్ని సూచనలు చేశారు. అనుమానితుల ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఓటర్ ఐడీ మొదలైన గుర్తింపు పత్రాలు కలిగి ఉన్నారా? లేదా? అనుమానిత వ్యక్తులు ప్రభుత్వ శాఖల నుంచి ఐడీ కార్డులు, ధ్రువపత్రాలు పొంది ఉంటే వాటిని ఎలా పొందారు? వారికి ఆశ్రయం ఎవరు ఇచ్చారు? స్థానికంగా వారికి ఎవరు సౌకర్యాలు కల్పిస్తున్నారు? వారికి సహకరిస్తున్న వ్యక్తులు, సంస్థల గుర్తింపు తదితర అంశాలపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని స్పష్టం చేశారు. జాతీయ భద్రత, ప్రజల భద్రతను అత్యంత ప్రాధాన్యంతాంశంగా పరిగణించి తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు. కొన్నేళ్ళ కిందట గుంటూరు, గతేడాది రాయలసీమ ప్రాంతాల్లో ఎన్ఐఏ. దాడులు చేసి అనుమానితులను అదుపులోకి తీసుకుందని ఈ విషయాన్నీ ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో మన పోలీసులు పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. దేశ భద్రత, రక్షణ అనేవి ఈ తరుణంలో అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్నవని చెబుతూ రాష్ట్ర పోలీసు యంత్రాంగం శాంతిభద్రతలతోపాటు అంతర్గత భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తే కేంద్ర ప్రభుత్వ చర్యలకి రాష్ట్రం సహకారం తోడవుతుందన్నారు.

### - గతంలోనూ ప్రస్తావించిన పవన్ కల్యాణ్

కానాడలో రేషన్ బియ్యం అక్రమ రవాణా అంశంపై గతేడాది నవంబర్ నెలలో పరిశీలనకు వెళ్ళిన సందర్భంలోనూ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దేశ అంతర్గత భద్రతను ప్రస్తావించారు. కాకినాడ జిల్లా రెవెన్యూ, పోలీస్, పోర్టు అధికారులతో మాట్లాడుతూ తీర ప్రాంతంలో నిఘా వ్యవస్థ సక్రమంగా లేని పక్షంలో అంతర్గత భద్రతకు ముప్పు వాటిల్లుతుందనే ఆందోళన వ్యక్తం చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రస్తావించిన అంశాలపై కేంద్ర హెూమ్ మంత్రిత్వ శాఖ వెంటనే సానుకూలంగా స్పందించింది. అందుకు అనుగుణంగా కేంద్ర నిఘా వర్గాలు తక్షణమే చర్యలకు ఉపక్రమించాయి.

# ఈ ప్రమాద ఘటన ఒక గుణపాఠం కావాలి

ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యతను గుర్తుచేస్తూ హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ప్రమాదం ఒక గుణపాఠం లాంటిదని ఆయన పేర్కొన్నారు. ఈ దురదృష్టకర సంఘటనపై ఆయన మాట్లాడుతూ, “పాతబస్తీ గుల్జార్ హౌస్ దగ్గర్లోని భవనంలో జరిగిన అగ్నిప్రమాదం మనందరికీ ఒక గుణపాఠం వంటిది. ఈ ప్రమాదంలో 17 మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం” అని తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పురాతన కట్టడాలలో అగ్నిమాపక భద్రతా నియమాలను ఏమాత్రం పట్టించుకోకపోవడం, వాటిని ఎప్పటికప్పుడు తనిఖీ చేయడంలో విఫలం కావడం వల్లే ఇంతటి ఘోర ప్రమాదం జరిగిందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇలాంటి నిర్లక్ష్యం వల్లనే అమాయకుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఉండేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. అగ్నిప్రమాదాల నివారణ, పాత భవనాల్లో భద్రతా ప్రమాణాల పెంపునకు సంబంధించి త్వరలోనే ఒక ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను ప్రభుత్వం సిద్ధం చేస్తుందని ఆయన వెల్లడించారు. పాత భవనాలకు సంబంధించి స్పష్టమైన మార్గదర్శకాలు, వాటిని కచ్చితంగా అమలుపరిచేలా చర్యలు తీసుకోనున్నట్లు ఆయన సూచనప్రాయంగా తెలిపారు.

# రైతులకు ఉచితంగా సోలార్ పంపుసెట్లు

సభా వేదిక నుంచి నల్లమల్ల డిక్లరేషన్‌ను, మంత్రులతో కలిసి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ డిక్లరేషన్‌తో ఆదివాసీలు, బంజారాలు, చెంచులకు ప్రభుత్వం లబ్ధి చేకూర్చనుంది. గిరిజన సంక్షేమానికి రూ.12,600 కోట్లు పనులు చేపట్టనున్నారు. నల్లమల్ల ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు అవసరమని, గతంలో పోడు భూములు పోరు భూములుగా మారాయని, ఇప్పుడు వాటిని వ్యవసాయ యోగ్యంగా మారుస్తున్నామని సీఎం రేవంత్ అన్నారు. పోడు భూములపై పోరాటం చేసిన వారిని జైల్లో పెట్టిన చరిత్ర గత ప్రభుత్వానిది అంటూ ఎద్దేవా చేశారు. పోడు భూముల్లో సోలార్ పంపుసెట్లను అందించి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్న ఘనత తమ ప్రభుత్వానిది అని కొనియాడారు. ప్రస్తుతం వ్యవసాయంలో ఉపయోగిస్తున్న కరెంట్ పంప్ సెట్ల స్థానంలో 100 రోజుల వ్యవధిలో సోలార్ పంప్ సెట్లు ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. రైతులు ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వమే నూటికి నూరు శాతం ఖర్చును భరిస్తుందని చెప్పారు. రైతులకు 5 హెచ్‌పీ, 7.5 హెచ్‌పీ సామర్థ్యం గల సోలార్ పంప్ సెట్లు ఉచితంగా అందిస్తామన్నారు. వ్యవసాయ అవసరాలకు వినియోగించిన తరువాత మిగిలిన విద్యుత్‌ను ప్రభుత్వం సేకరించి ఆ విలువను మహిళా రైతుల ఖాతాల్లో ప్రతి నెల జమ చేస్తుందని వివరించారు. ఈ విధంగా ప్రతి రైతు నెలకు రూ. 3 వేల నుంచి 5 వేల వరకు అదనంగా సంపాదించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. అంతే కాకుండా ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ. 60 వేల కోట్లు రైతుల కోసం ఖర్చు చేసిందని గుర్తు చేశారు. సన్నాలు పండించే రైతులకు మద్దతు ధరతోపాటు రూ. 500 బోనస్ అందిస్తున్నామని రేవంత్ తెలిపారు. వరి వేస్తే ఉరే అనే పరిస్థితుల నుంచి వరి వేస్తే సిరి అనే పరిస్థితులు కల్పించామని స్పష్టం చేశారు. పేదలందరికీ సన్న బియ్యం అందించి వారి ఆత్మగౌరవాన్ని మరింత పెంచామని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో 3 కోట్ల 10 లక్షల మంది పేదలకు సన్న బియ్యం 50 లక్షల పేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు సీఎం. ఆడబిడ్డలను ఆర్టీసీ బస్సులకు యజమానులను చేశామని వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి బాధ్యతలను స్వయం సహాయక సంఘాల మహిళలకు అప్పగించామని వివరించారు. అదానీ, అంబానీలతో పోటీ పడేలా ఆడబిడ్డలకు తమ ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని వెల్లడించారు. పాలమూరోల్లకు పాలన చేతకాదన్న వాళ్లకు తెలంగాణను నెంబర్ వన్ గా నిలబెట్టగలమని నిరూపించామన్నారు. ఎంతోమంది ప్రధానులు అయినా ప్రతీ తండాలో పేదవాడి గుండెల్లో నిలిచిపోయింది మాత్రం ఇందిరమ్మ మాత్రమేనని కొనియాడారు. మరోవైపు ‘ఇందిర సౌర గిరి జల వికాసం’ పేరు పలకటానికి కష్టంగా ఉందని పథకం పేరను “ఇందిర సోలార్ గిరి జల వికాసం”గా మార్చాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను విజ్ఞప్తి చేశారు. సౌర అనే బదులు సోలార్ అని పెడితే మా వాళ్లకు అల్కక అర్థమైతది అంటూ సీఎం రేవంత్ చెప్పారు.

# మహిళ వేలును కొరికివేసిన చీటీ నిర్వహాకుడు

**హైదరాబాద్** మధుర నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక చీటీ నిర్వహకుడు ఒక మహిళ చూపుడు వేలు కొరికివేసాడు. దాంతో మహిళ వేలు ఊడి కిందపడ్డాది. ఆ వేలు పట్టుకుని బాదితురాలు ఆస్పత్రికి పరుగులు తీసింది. వైద్యులు వేలును అతికించలేమని చెప్పారు. హైదరాబాద్ మధురానగర్ లో ఘటన జరిగింది. పోలీసులు నిందితుడు హేమంత్ ను అరెస్ట్ చేసాడు.



# సంపాదకీయం

## సోషల్ మీడియా బాధ్యత తప్పుతోందా

దేశప్రజలను ఉద్దేశించి మోడీ చేసిన ప్రసంగం చాలా ప్రధానమైంది. మోదీ ఎన్నో అనుమానాలకు జవాబిచ్చే ప్రయత్నం చేశారు. పహల్గాం దాడి తర్వాత భారత ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'ను ప్రతి రాజకీయ పార్టీ స్వాగతించిందని, యావత్ భారత ప్రజలు మద్దతు పలికారని చెప్పుకొచ్చారు. 'ఉగ్రవాదులను తుదముట్టించేం దుకు భారత సైన్యానికి పూర్తి స్వేచ్ఛని చ్చామన్నారు.మన సోదరీమణులు, మన కుమార్తెల నుదుటి నుంచి సిందూరం తొలగిస్తే ఏం జరుగుతుందో ఇప్పుడు ప్రతి ఉగ్రవాదికీ, ప్రతి ఉగ్రవాద సంస్థకూ తెలిసొచ్చిం ది' అని, 'ఉగ్రవాదం,- చర్చలు ఒకేసారి సా ధ్యం కావు. ఉగ్రవాదం, వాణిజ్యం కూడా ఒకేసారి సాధ్యం కావు. నీరు, రక్తం కలిసి ప్రవహించలేవు' అని కూడా ప్రకటించారు. ఇదంతా సరే.. ఇదే రోజు అమెరికా అ ధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 'భారత్ మ ధ్య యుద్ధాన్ని నేనే ఆపాను.పాకిస్థాన్‌ను కాళ్లబేరానికి రప్పించామని మనం అంటున్నాం. ఉగ్రమూకలను తుదముట్టించి తీరుతామంటున్నాం. పాక్ మాత్రం మనకంటే ముందే భారత్‌పై విజయం తనదేనని నిర్మొహమాటంగా ప్రకటించుకున్నది. కానీ పాకిస్థాన్‌లో మసూద్ అజర్, హఫీజ్ సయీద్ వంటి ముష్కరులు భారత్‌కు సవాల్ విసురుతూనే ఉన్నారు. పహల్గాం దాడికి ప్రతీకారం తీర్చుకున్నామని మోదీ అంటున్నారు. అయితే..ఇకముందు ఉగ్ర మూక లు దాడులకు తెగబడవా? వారి నుంచి భారత్‌కు ఎలాంటి ముప్పు ఉండదా? అనే ప్రశ్న ఇప్పుడు తలెత్తుతున్నది. మే 12న జమ్మూకశ్మీర్‌లోని షోపియాన్ జిల్లాలో ఉగ్రవాదులు, భద్రతా దళాల మధ్య కాల్పులు జరిగాయి. కాల్పుల్లో 'లష్కర్ ఏ తోయిబా' అనే ఉగ్రవాద సంస్థకు చెందిన ముగ్గురు మృతిచెందారు.ఈ దాడికి ముందు ఇదే నెల 8వ తేదీ రాత్రి సాంబా జిల్లా పరిధిలోని దేశ సరిహద్దు నుంచి ఏడుగురు ఉగ్రవాదులు చొరబడేందుకు యత్నించారు. వారందరినీ భారత భద్రతా బలగాలు మట్టుపెట్టాయి. చొరబాటుదారులంతా 'జైషే మహమ్మద్' అనే ఉగ్రవాద సంస్థకు చెందిన వారని తర్వాత తెలిసింది.ఇలా ఎప్పటికప్పుడు పాక్ ప్రభుత్వంతో పాటు ఉగ్రవాద సంస్థలు భారత్‌ను కవ్విస్తున్న ఘటనలు పునరావృతమవుతూనే ఉన్నాయి. అలాంటప్పుడు ఇకపై భారత్‌లో ముష్కరుల దాడి కారణంగా 'ఒక్క ప్రాణం కూడా పోదు' అని ధీమాగా ఉండగలమా?రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు నెలకొనప్పుడు సోషల్ మీడియాలో ఇష్టం వచ్చినట్లు రాతలు సరికాదు. మనకు వాక్ స్వాతంత్ర్యం, భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ ఉందన్న మాట వాస్తవమే. కానీ.. అవి భారత రాజ్యాంగం ఇచ్చిన విలువైన హక్కులు. భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ (ఆర్టికల్ 19(1ఎ)) ప్రకారం ప్రతి పౌరుడు తన అభిప్రాయాలను స్వేచ్ఛగా ప్రకటించే హక్కు ఉంది.తన విశ్వాసాలను నిర్భయంగా మాట్లాడే హక్కు ఉంది. అది మౌఖికంగానైనా. రాత పూర్వకంగానైనా. లేదా ఇతర ఏ పద్ధతుల్లోనైనా ఆ స్వేచ్ఛను వినియోగించుకోవచ్చు. కానీ.. ఆ స్వేచ్ఛను విచక్షణా రహితంగా, ఆలోచనా రహితంగా వినియోగించుకోవడం మరో దుర్మార్గమే అవు తుంది.ం

ప్రజలు శాంతియుతంగా ప్రదర్శనలు నిర్వహించవచ్చు.నిరసన కార్యక్రమా లు చేపట్టవచ్చు.వృత్తి లేదా వ్యాపారం ఏదైనా చేసుకోవచ్చు. ఆ చర్యలన్నీ దేశ సార్వభౌమాధికారానికి, దేశ సమగ్రతకు భంగం కలిగించకూడదు. ప్రజాశాంతికి, నైతికతకు విరుద్ధంగా ఉండకూడదు. మతం, జాతిపరమైన వైషమ్యా లను పెంచకూడదు. భావవ్యక్తీకరణ హక్కు ప్రజాస్వామ్యానికి చాలా అవసరం. అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తీకరించడానికి, సమాజంపై ప్రభావాన్ని చూపడానికి సహాయపడతాయి. స్వేచ్ఛను బాధ్యతాయుతంగా వాడుకోవాలి.పహల్గాంలో ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్ ప్రభుత్వ అధికారిక 'ఎక్స్' అకౌంట్‌ను భారత్ నిషేధించింది. అలాగే పలువురు పాకిస్థాన్ జర్నలిస్టులు, ఆదేశ రక్షణశాఖ 'ఎక్స్' ఖాతాలనూ బ్లాక్ చేసింది. ఇదే క్రమంలో పాకిస్థాన్‌కు చెందిన 16 యూ ట్యూబ్ చానళ్లతో పాటు ఆ దేశ ఓటీటీలను సైతం నిషేధించింది. నిషేధిత చానెల్ జాబితాలో మాజీ క్రికెటర్ షోయబ్ అక్తర్‌కు చెందిన యూట్యూబ్ చానల్ కూడా ఉంది. కశ్మీర్‌పై తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారన్న కారణంతోనే భారత్ ఇలాంటి చర్యలు చేపడుతున్నది. సమాచార సాంకేతిక పరిజ్ఞాన చట్టం 2021లోని నిబంధనల ప్రకారం భారత ప్రభుత్వం ఈ చర్యలు తీసుకున్నది. అయితే.. ఇటీవల కేంద్రం 'ది వైర్' వెబ్‌సైట్‌ను బ్లాక్ చేయడంపై దేశవ్యాప్తంగా అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి.పాకిస్థాన్ నుంచి వచ్చే కథనాలను ఆ వెబ్‌సైట్ నుంచి తొలగించాలనే ఆదేశాలు న్నాయి. నిషేధిత వెబ్‌సైట్ల జాబితాలో 'ది వై ర్' వంటి వెబ్‌సైట్‌ను చేర్చడం న్యాయం కాదని సీపీఐ జాతీయ కార్యదర్శి డీ రాజా అభిప్రాయపడ్డారు. అలాగే ఇంటర్నెట్ ఫ్రీడం ఫౌండేషన్ తరఫు న్యాయవాది, ఫౌండర్ డైరెక్టర్ అపర్ గుప్తా సైతం 'ది వైర్' వెబ్‌సైట్‌ను బ్లాక్ చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.ఫేక్ న్యూస్ కూడా దేశ సమగ్రతకు ప్రమాదం. జమ్మూ కశ్మీర్‌లోని రాజౌరిలో ఆర్మీ బ్రిగేడ్‌పై ఆత్మాహుతి దాడి జరిగినట్లు ఇటీవల ప్రసార మాధ్యమాల్లో వార్తలు ప్రసారమయ్యాయి.

దాడి జరిగినట్లు వార్తలు ప్రసారమవుతున్న ఏడు వీడియోలను కేంద్ర ప్రభుత్వం పరిశీలించింది. చివరకు ఆ వార్తల్లో వాస్తవం లేదని, ఆ వీడియోలు ఫేక్ అని తేల్చింది. అలాగే పంజాబ్‌లోని జలంధర్‌పై డ్రోన్ అటాక్ జరిగినట్లు వచ్చిన వార్తలు కూడా ఫేక్ అని ప్రకటించింది.ఇలా కేంద్ర ప్రభుత్వం అప్రమత్తంగా ఉంటూ నిజానిజాలను ప్రజల కు చెప్పడం ఎంతో మేలు చేస్తుంది. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో(పీఐబీ) చాలా సమర్థంగా పనిచేస్తుదనడానికి పై విషయాలే నిదర్శనం. ప్రజలు ఫేక్ వార్తలు నమ్మొ ద్దు. వాస్తవం తెలుసుకోవడానికి ప్రయత్నించాలి. కొందరు సోషల్ మీడియా వేదికగా ప్రజల్లో భయాందోళనలు కలిగించే విధంగా పోస్టులు పెడుతున్నారు.వీడియోలు షేర్ చేస్తున్నారు. ప్రజలు ఎప్పటికప్పుడు పీఐబీ ప్రకటనలు చదవితే మేలు. చదవడమే కాదు.. పుకార్లు లేదా ఫేక్ న్యూస్‌ను ఎదుటి వారికి తెలియజెప్పాలి. అలాగే సైనికులు కుటుంబాలకు అండగా నిలవాల్సిన సందర్భం ఇది. ముఖ్యంగా యుద్ధంలో పాల్గొని అమరులైన వారి కుటుంబాలకు బాసటగా నిలవాలి.

## మామిడి ఫ్యాక్టరీ యజమానులకు బ్యాంకు వారు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలి

**- జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్**

**తిరుపతి :** సోమవారం సాయంత్రం స్థానిక కలెక్టర్ ఛాంబర్ నుండి మామిడి ఫ్యాక్టరీ యజమానులకు బ్యాంకు వారు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, బ్యాంకు అధికారులతో కలిసి కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ వర్చువల్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ మ్యాంగో పల్ప్ ప్రాసెసింగ్ సంస్థలు గత రెండు సంవత్సరములుగా పల్ప్(జ్యూస్) అమ్ముడుపోనందున చాలావరకు సంస్థల నందు నిల్వలు ఉన్నాయ పేరుకు పోయిన నిల్వలు అధికంగా ఉన్నందున బ్యాంకు వారికి కట్టవలసిన. వడ్డీని 6 మాసములు పొడిగించవలసినదిగా గత సమావేశంలో కోరియున్నందున వారు కోరిన విషయాలను ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ వారితో మామిడి ప్రాసెసింగ్ యాజమాన్యం వారు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించగా వారు సానుకూలంగా స్పందించి ప్రత్యేక డిసిసి జరిపి ఈ అంశములను ఆమోదింపచేసి ప్రభుత్వానికి తెలియపరచ వలసినదిగా తెలిపి ఉన్నారని అన్నారు. అందులో భాగంగా నేడు ప్రత్యేక డిసిసి సమీక్ష సమావేశంలో అందరూ బ్యాంకు అధికారులు పాల్గొనడం జరిగిందన్నారు.ఈ సమీక్షలో అన్ని బ్యాంక్ అధికారులు మ్యాంగో పల్ప్ ప్రాసెసింగ్ సంస్థలకు 6 మాసముల పాటు వడ్డీని పొడిగించుటకు బ్యాంకుల వారు ఆమోదం తెలిపి ప్రభుత్వానికి సమర్పిస్తామని తెలిపారని తెలియజేసారు.ఈ సమావేశంలో ఉద్యానశాఖాధికాదికారి దశరథ రామి రెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్ గుంటూరు రవికుమార్, ఇతర బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## మాదిగ హక్కుల దండోరా జగిత్యాల జిల్లా కన్వీనర్‌గా మంతెన స్వామి మాదిగ నియామకం

**జగిత్యాల :** మాదిగ హక్కుల దండోరా (ఎంహెచ్‌డీ) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో, మాదిగల సంక్షేమం, హక్కుల సాధన లక్ష్యంగా జరుగుతున్న ఉద్యమాన్ని మరింత పటిష్ఠం చేయడమే లక్ష్యంగా జిల్లా కమిటీల పునర్నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేశారు.. ఇందులో భాగంగా జగిత్యాల జిల్లా కన్వీనర్‌గా ఎండపల్లి మండలం రాజరాంపల్లె గ్రామానికి చెందిన మంతెన స్వామి మాదిగ ని నియమించడమైనట్లు రాష్ట్ర అధ్యక్షులు రేగుంట సునీల్ మాదిగ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "మాదిగ హక్కుల దండోరా" ఉద్యమాన్ని గ్రామ స్థాయిలోనుండి రాష్ట్ర స్థాయికి విస్తరించి, మాదిగల హక్కుల సాధనలో సంఘటితంగా ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దీని కోసం ప్రతీ జిల్లాలో, మండలాల్లో, నియోజకవర్గాల్లో సమర్ధవంతమైన నాయకత్వం ఉండాలన్నారు. గతంలో మంతెన స్వామి మాదిగ సంఘాల మధ్య మంచి సంబంధాలు ఏర్పరచుకొని, గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక సేవలతో గుర్తింపు పొందారని ఆయన పేర్కొన్నారు. ఉద్యమ నిబద్ధత, జాతి పట్ల ఉన్న కట్టుబాటు, సుదీర్ఘ అనుభవం నేపథ్యంలో ఆయనకు ఈ బాధ్యతలు అప్పగించినట్లు తెలియజేశారు.

## నందిగం సురేశ్ కు రిమాండ్

**- జూన్ 2 వరకు రిమాండ్ విధించిన కోర్టు**

**- టీడీపీ కార్యకర్తపై దాడి కేసులో నందిగం సురేశ్ అరెస్టు**

తెలుగుదేశం పార్టీ కార్యకర్తపై దాడి కేసులో అరెస్టైయిన మాజీ ఎంపీ, వైసీపీ నేత నందిగం సురేశ్ కు కోర్టు రిమాండ్ విధించింది. వచ్చే నెల 2 వరకు నందిగం సురేశ్ కు రిమాండ్ విధిస్తూ మంగళగిరి కోర్టు పోలీసులకు ఆదేశాలు జారీచేసింది. కోర్టు ఆదేశాలతో పోలీసులు ఆయనను గుంటూరు జిల్లా జైలుకు తరలిస్తున్నారు. నందిగం సురేశ్ ను ఆదివారం ఉదయం అరెస్ట్ చేసిన పోలీసులు.. మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయనకు వైద్య పరీక్షలు నిర్వహించారు. సోమవారం ఉదయం మంగళగిరి కోర్టులో ఆయనను హాజరుపరిచారు. ఈ సందర్భంగా పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. కోర్టు ప్రాంగణానికి భారీగా చేరుకున్న నందిగం సురేశ్ అనుచరులను అక్కడి నుంచి వెళ్లగొట్టారు.

## నియోజకవర్గాల పునర్విభజన జరిగితే రేసులో టిడిపి, వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థులు





**కొలిమిగుండ్ల :** 2026వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ లో నియోజకవర్గాల పునర్విభజన జరిగితే నంద్యాల జిల్లాలో కోయిలకుంట్ల నియోజకవర్గం గా నూతన నియోజకవర్గం ఏర్పాటు అవుతుందని కోవెలకుంట్ల, అవుకు, సంజామల, కొలిమిగుండ్ల మండలాలలో విస్తృతంగా ప్రజల్లో చర్చ జరుగుతున్నది. అందరూ అనుకున్నట్లుగా నియోజకవర్గాల పునర్విభజన జరిగితే కోయలకుంట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థులుగా పలువురు ఆశావాహులు ఇప్పటినుండి తమ వ్యూహాలకు పదును పెట్టి నిత్యం ప్రజలతో మమేకమై ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేసి తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాలని కొందరు నాయకులు తహతహలాడుతున్నారు. కొలిమిగుండ్ల మండలం గోరుమానుపల్లె గ్రామానికి చెందిన మూలే రామేశ్వర్ రెడ్డి, గత 30 సంవత్సరాల నుండి రాజకీయాలలో ఉంటూ తమదైన స్టైల్ లో సభలలో ప్రసంగాలను వినిపిస్తూ ఉంటారు. ఎర్రబోతుల వెంకటరెడ్డి వర్గీయుడుగా రామేశ్వర్ రెడ్డి ఉంటూ మొదటిసారిగా గోరుమానుపల్లె గ్రామ సర్పంచ్ గా రామేశ్వర్ రెడ్డి పనిచేశారు. ఆ తర్వాత మాజీ ఎమ్మెల్యే చల్లా రామకృష్ణారెడ్డి అనుచరుడిగా రామేశ్వర్ రెడ్డి పనిచేశారు. ప్రస్తుతం గత 13 సంవత్సరాల నుండి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అనుచరుడుగా ఉంటూ అంచెలంచెలుగా రాజకీయంగా ఎదుగుతూ ప్రస్తుతం కొలిమిగుండ్ల మండల టిడిపి అధ్యక్షుడిగా మూలే రామేశ్వర్ రెడ్డి పనిచేస్తున్నారు. ఈయనకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అండదండలు మరియు ప్రస్తుత మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అండదండలు పుష్కలంగా ఉన్నాయి. మూలె రామేశ్వర్ రెడ్డి ఆర్థికంగా బలమైన నేత అని నియోజకవర్గం అంతా చర్చించుకుంటున్నారు. ఈనెల 19న అంటే సోమవారం నాడు కోయిలకుంట్ల పట్టణంలో జరిగిన మినీ మహానాడు సభలో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని టిడిపి కార్యకర్తల మధ్యన వారిని మూలె రామేశ్వర్ రెడ్డి పొగడ్తలతో ముంచేత్తారు. రానున్న రోజుల్లో నియోజకవర్గాలు పునర్విభజన జరిగితే కోవెలకుంట్ల నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా మూలే రామేశ్వర్ రెడ్డి పోటీ చేసే ఆలోచనలో ఉన్నట్లు కోవెలకుంట్ల, సంజామల, అవుకు, కొలిమిగుండ్ల మండలాలలో ఉన్న ప్రజలు విస్తృతంగా చర్చించుకుంటున్నారు. ఇప్పటికే మూలే రామేశ్వర్ రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కోయిలకుంట్ల టిడిపి ఎమ్మెల్యే టికెట్ తనకు కేటాయించాలని చర్చించినట్లు నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు. కోయిలకుంట్ల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా మూలే రామేశ్వర్ రెడ్డి రేసులో ఉంటాడని నాలుగు మండలాల ప్రజలు చర్చించుకుంటున్నారు. కోవెలకుంట్ల వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే చల్లా రామకృష్ణారెడ్డి కోడలు చల్లా శ్రీలక్ష్మి రేసులో ఉన్నట్లు నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు. చల్లా శ్రీలక్ష్మి ప్రస్తుతం అవుకు మండల జడ్పిటిసి సభ్యురాలుగా ప్రజలకు సేవలు అందిస్తున్నది. చల్లా శ్రీలక్ష్మికి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అండదండలు ఆశీస్సులు పుష్కలంగా ఉన్నాయి. కోవెలకుంట్ల, అవుకు, సంజామల, కొలిమిగుండ్ల మండలాలలో చల్లా శ్రీలక్ష్మి నిత్యం ప్రజల్లో తిరుగుతూ నన్ను ఆశీర్వదించాలని ఆమె ఇప్పటినుండి ప్రజలను కోరుతూ ఉండడంతో వైసీపీ తరఫున కోయిలకుంట్ల ఎమ్మెల్యే అభ్యర్థిగా చల్లా శ్రీలక్ష్మి రేసులో ఉన్నట్లు ప్రజలు విపరీతంగా చర్చించుకుంటున్నారు. చల్లా శ్రీలక్ష్మి నిత్యం ప్రజల్లోకి వెళు తూ తన మామ చల్లా రామకృష్ణారెడ్డి, తన భర్త చల్లా భగీరథ రెడ్డి పేరు చెప్పుకొని ప్రజల్లోకి దూసుకెళుతున్నది. ఎక్కడ శుభకార్యం జరిగిన చల్లా శ్రీలక్ష్మి అక్కడ ప్రత్యక్షమై నూతన వధూవరులను ఆశీర్వదించి ప్రజలతో మమేకమవుతున్నది. కోయిలకుంట్ల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రేసులో మూలే రామేశ్వర్ రెడ్డి, వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రేసులో చల్లా శ్రీలక్ష్మి పోటీ చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ప్రజలు విపరీతంగా చర్చించుకుంటున్నారు. ఎవరు ఏ పార్టీ తరఫున పోటీ చేస్తారో చూడాలంటే ఖచ్చితంగా నియోజకవర్గాల పునర్విభజన జరిగితేనే వీరు పోటీ చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని నాలుగు మండలాల ప్రజలు చర్చించుకుంటున్నారు. ఎవరు ఏ పార్టీ తరఫున పోటీ చేస్తారో చూడాలంటే 2026 చివరి వరకు వేచి చూడాల్సిందేనని ప్రజలు అంటున్నారు.

## అందుబాటులో లేని రేషన్ షాపులు

**- అవస్థలు పడుతున్న ప్రజలు**

**- 31వ వార్డులో దూరంగా రేషన్ షాపులు**

**- షేక్ జహంగీర్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఆరోపణ**

**వనపర్తి** పట్టణ మున్సిపాలిటీ లోని 31 వార్డులో ప్రజలకు అందుబాటులో రేషన్ షాపులు లేకపోవడం మూలంగా ప్రతినెల రేషన్ సరుకులు తీసుకోవడానికి వృద్ధాప్యంలో ఉన్న వృద్ధులు ప్రమాదవశాత్తు దూరం వెళ్లలేక కిందపడిపోతున్నారని షేక్ జహంగీర్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. గత కొంతకాలం నుంచి మున్సిపాలిటీలోని 31 వ వార్డులో ఉండవలసిన 15 ,16 నెంబర్ గల రేషన్ షాపులు నివాస ప్రాంతాలకు దూరంగా అందుబాటులో లేకుండా ఉన్నాయని ఆయన అన్నారు. 31 వ వార్డు ప్రజలు జీవిస్తున్న అత్యధిక జనాభా కలిగిన ప్రాంతంలో 15 వ 16వ రేషన్ షాపులు కేటీఆర్ నగర్ లోని పాలిటెక్నిక్ కళాశాల వెనుక భాగంలో ఉన్నాయని అక్కడ 31 వ వార్డు ప్రజలు చాలా తక్కువ ఉన్నారని అత్యధికంగా 31 వ వార్డు ప్రజలు బసవన్న గడ్డ ప్రాంతంలో నివసిస్తున్నారని అందులో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలు అత్యధికంగా ఉన్నారని ఈ విషయం జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి దృష్టికి ఎన్నోసార్లు విన్నవించినా కూడా ఫలితం దక్కలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 31 వ వార్డు ఏరియా ప్రాంతం లో ఉండవలసిన రేషన్ షాపులు పక్కనే ఉన్న మరొక మున్సిపల్ వార్డుకు సమీపంలో ఉన్నాయని దానివల్ల 31 వార్డు ప్రజలు అనేక ఇక్కట్లకు గురవుతున్నారని అన్నారు. రేషన్ షాకుల కోసం వృద్ధాప్యంలో ఉన్న వృద్ధులు దూరం వెళ్లి రేషన్ బియ్యం తెచ్చుకోలేకపోతున్నారని కొంతమంది కిందపడి ప్రమాదాలకు గురైన సంఘటన కూడా ఉన్నాయని ఆయన అన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి 31 వ వార్డు ప్రజల సౌకర్యార్థం రేషన్ షాపును బసవన్నగడ్డ ప్రాంతంలో ఏర్పాటు చేయాలని 15 లేదా 16 రేషన్ షాపులను ఏదైనా ఒక షాపును బసవన్న గడ్డ ప్రాంతంలో ఉండే విధంగా తక్షణ చర్యలు తీసుకోవాలని షేక్ జహంగీర్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు
జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## ప్రజావాణి ఫిర్యాదులను వేగంగా పరిష్కరించాలి

**- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి.....**



**వనపర్తి** ప్రజావానికి వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అర్జిదారులతో దరఖాస్తు తీసుకున్నారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రసంగిస్తూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ఫిర్యాదులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి ద్వారా మంత్రి ద్వారా జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. నేడే ప్రజావాణి కి మొత్తం 45 ఫిర్యాదులు వచ్చినట్లు తెలపారు చిత్రంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి. వనపర్తి జిల్లా అదునపు( రెవిన్యూ) కలెక్టర్ జి. వెంకటేశ్వర్లు. వనపర్తి జిల్లా జడ్పీ సీఈఓ ఇంచార్జ్ లోకల్ బాడీ స్థానిక సంస్థల కలెక్టర్ యాదయ్య. కలెక్టర్ సీసీ కిరణ్ కుమార్ రెడ్డి. వనపర్తి ఆర్టీవో సుబ్రహ్మణ్యం. వివిధ శాఖల అధికారులు. అర్జీదారులు తదితరులు ఉన్నారు...

## ప్రైవేట్ స్కూల్ బస్సులు అన్ని రకాల ధ్రువపత్రాలు కలిగి ఉండాలి

**- జగిత్యాల జిల్లా రవాణా శాఖ అధికారి భద్రు నాయక్**




**కోరుట్ల :** కోరుట్ల యూనిట్ ఆఫీస్ పరిధిలో గల కోరుట్ల, మేడిపల్లి, కథలాపూర్, మెట్ పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాల ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు సకాలంలో స్కూల్ వాహన పత్రాలు చేసుకోవాలని జిల్లా రవాణా శాఖ అధికారి భద్రు నాయక్ తెలిపారు.సోమవారం కోరుట్ల రవాణా శాఖ కార్యాలయంలో కోరుట్ల యూనిట్ ఆఫీస్ పరిధిలో గల స్కూల్ యాజమాన్యాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి భద్రు నాయక్ మాట్లాడుతూ ప్రవేట్ స్కూల్ బస్సులకు సంబంధించి వాహనాలను ఫిట్నెస్, పర్మిట్, రిజిస్ట్రేషన్, పొల్యూషన్, టాక్స్ మరియు వాహన డ్రైవర్ కు తగిన అర్హతలు గల లైసెన్సు కలిగి ఉండాలని కోరారు. ప్రైవేట్ స్కూల్ బస్సులో హెవీ లైసెన్స్ పొంది కనీసం ఐదు సంవత్సరాల అనుభవం కలిగిన డ్రైవర్ల మాత్రమే ఉపయోగించుకోవాలని, ప్రైవేట్ స్కూల్ బస్ నడిపేందుకు డ్రైవర్లు 60 సంవత్సరాల పైబడిన వారు ఉండకూడదని, ప్రైవేట్ స్కూల్ బస్సుల్లో మెడికల్ ఎమర్జెన్సీ ఫస్ట్ అండ్ కిడ్స్, ఫైర్ ఎగ్జిట్స్ తప్పక కలిగి ఉండాలని తెలిపారు.స్కూల్ బస్సుల పట్ల స్కూల్ యాజమాన్యాలు జాగ్రత్తలు తీసుకోవాలని, బస్సుల యొక్క ఫిట్నెస్, ఇన్సూరెన్స్ బస్సుకు సంబంధిత ధ్రువపత్రాలు సకాలంలో కలిగి ఉండాలని లేకుంటే స్కూల్ బస్సుల పట్ల కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కానిస్టేబుల్స్ గిరీష్,వజ్ర ,రవాణా శాఖ సిబ్బంది ,వివిధ పాఠశాల యాజమాన్యాలు పాల్గొన్నారు

## రామ్‌కి ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేయాలి

**- గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్**

వేలాదిమంది పొట్టలు కొట్టడమే కాకుండా జిహెచ్ఎంసి ఆదాయానికి భారీగా గండి కొడుతున్న రామ్ కి సంస్థతో చేసుకున్న ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేయాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. యూనియన్ అధ్యక్షుడు గోపాల్ గవర్నర్ కార్యాలయంలో ఈ మేరకు వినతిపత్రాన్ని అందజేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో చేసుకున్న అగ్రిమెంట్ ని కొనసాగించడం ఏమిటని నిలదీశారు. రామ్ కి ఒప్పందంతో సుమారు వేలాది మంది రోడ్డున పడే ప్రమాదం ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని రాష్ట్రాలలో ఒప్పందాలు రద్దు చేసుకున్న తెలంగాణలో ఎందుకు కొనసాగిస్తున్నారని నిలదీశారు. తొలగించిన కార్మికులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. జిహెచ్ఎంసి కార్మికులు విధులు నిర్వహిస్తుండగా బిల్లులు మాత్రం రామ్ కి చెల్లిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. హైదరాబాద్ నగరాన్ని అష్టదిగ్బంధం చేస్తామని హెచ్చరించారు.

# ఆ ఆరు ఎవరికి

**హైదరాబాద్ :** తెలంగాణ కేబినెట్ విస్తరణ అంశంపై మళ్లీ తెరపైకి వచ్చింది. గత కొంత కాలంగా వాయిదా పడుతున్న సంగతి తెలిసిందే. అయితే ఈ నెలాఖారు లేదా జూన్ మొదటి వారంలో మంత్రివర్గ విస్తరణ ఉంటుందని తెలుస్తోంది. ఇదే విషయంపై రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కీలక ప్రకటన చేశారు.తెలంగాణ మంత్రివర్గ విస్తరణ అప్పుడు.. ఇప్పుడూ అంటూ చాలా రోజులుగా ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. కొత్త ప్రభుత్వం ఏర్పాటై ఏడాదిన్న దాటినా ఇంకా పూర్తిస్థాయి మంత్రివర్గం కొలువుదీరలేదు. ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి విస్తరణపై ఊహాగానాలు వినిపిస్తూనే ఉన్నప్పటికీ? ఖరారు మాత్రం కావటం లేదు. ఈ ఏడాది ఉగాది వేళ తప్పకుండా విస్తరణ ఉంటుందని భావించినప్పటికీ? జరగలేదు. అయితే తాజాగా మంత్రివర్గ విస్తరణ వ్యవహారం మళ్లీ తెరపైకి వచ్చింది.ఈ నెలాఖరులో లేదా జూన్ మొదటి వారంలో మంత్రివర్గ విస్తరణ ఉండొచ్చని తెలుస్తోంది. ఇదే విషయాన్ని రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సూచనప్రాయంగా ధ్రువీకరించారు. శనివారం నిజామాబాద్ లో మాట్లాడిన ఆయన? పీసీసీ చీఫ్‌గా తనను కేవలం సలహాలు, సూచనలు మాత్రమే అడుగుతారని?. తుది నిర్ణయం మాత్రం పార్టీ హైకమాండ్ దే అంటూ ఓ ప్రశ్నకు జవాబునిచ్చారు. పీసీసీ చీఫ్ ప్రకటన ద్వారా?. మంత్రివర్గ విస్తరణ ఈసారి తప్పకుండా ఉండొచ్చన్న అభిప్రాయాలు బలంగా వ్యక్తమవుతాయి2024, డిసెంబర్ 7వ తేదీకి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయింది. అయినా ఇంకా 6 మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. దీనిపై విమర్శలు వస్తున్నాయి. ఆశావాహులు కూడా అలక పూనుతున్నారనే ప్రచారం జరుగుతోంది. పూర్తిస్థాయి కేబినెట్ ను ఏర్పాటు చేయాలని పార్టీలోని నేతలంతా కోరుతున్నారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు తర్వాత? కీలక నేతలకు మంత్రివర్గంలో అవకాశం కల్పించారు. ఆ తర్వాత ఖాళీలను కూడా భర్తీ చేయాలని భావించినప్పటికీ లోక్ సభ ఎన్నికల కోడ్ వచ్చేసింది. దీంతో కాంగ్రెస్ అధినాయకత్వం?. ఎన్నికలపై ఫోకస్ పెట్టాల్సి వచ్చింది. ఎన్నికల ఫలితాలు రావటంతో మళ్లీ పాలనపై ఫోకస్ పెట్టింది ప్రభుత్వం. ఇదే సమయంలో పూర్తిస్థాయి కేబినెట్ టీమ్ తో ముందుకెళ్లాలని భావించినప్పటికీ? పలు కారణాల రీత్యా వాయిదా పడుతూ వచ్చింది.మంత్రివర్గ విస్తరణ చోటు కోసం చాలా మంది ఎమ్మెల్యేలు ప్రయత్నాలు చేస్తున్నారు. ఆరు స్థానాలు మాత్రమే ఖాళీ ఉండగా? వీటి కోసం చాలా మంది నేతలు రేసులో ఉన్నారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ నుంచి చేరిన ఎమ్మెల్యేలు కూడా వీటిని ఆశిస్తున్నారు. దీంతో కేబినెట్ లో ఎవరికి చోటు దక్కబోతుందనేది ఆసక్తికరంగా మారింది.ప్రస్తుత కేబినెట్ లో నాలుగు ఉమ్మడి జిల్లాలకు ప్రాతినిధ్యం కల్పించలేదు. విస్తరణలో ఆ నాలుగు జిల్లాలకు కచ్చితంగా చోటు కల్పించాల్సి ఉంటుందన్న చర్చ గట్టిగా వినిపిస్తోంది.ప్రస్తుత కేబినెట్ లో ఉమ్మడి నిజామాబాద్ నుంచి ఎవరూ లేరు. ఇక్కడ్నుంచి పార్టీ సీనియర్ నేత సుదర్శన్ రెడ్డి పేరు ప్రధానంగా వినిపిస్తోంది.కేబినెట్ లో చోటు కోసం ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే ఆయన సోదరుడు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కేబినెట్ లో కొనసాగుతున్నారు. ఒకే ఇంట్లో ఇద్దరికి మంత్రి పదవులు ఇస్తారా లేదా అనేది ఆసక్తికరంగా మారింది. ఇక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి జి. వివేక్, ప్రేమ్ సాగర్ రావు రేసులో ఉన్నారు. వీరిద్దరిలో ఒకరికి మాత్రమే ఛాన్స్ దక్కే అవకాశం ఉంది.ఇక గ్రేటర్ హైదరాబాద్ నుంచి ఒకరికి అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ అధినాయకత్వం భావిస్తోంది. అయితే ఇక్కడ పార్టీ తరపున గెలిచిన ఎమ్మెల్యేలు లేరు. కంటోన్మెంట్ ఉప ఎన్నికలో గెలిచి మాత్రమే ఖాతా తెరిచింది. ఇక బీఆర్ఎస్ నుంచి గెలిచిన దానం నాగేందర్ పార్టీలో చేరారు. ఆయన సిటీ నుంచి కేబినెట్ బెర్త్ ను కోరుతున్నారు. ఆయనే కాకుండా పలువురు నేతలు కూడా మంత్రి పదవిని ఆశిస్తున్నారు.మంత్రివర్గ విస్తరణలో ముదిరాజ్ సామాజికవర్గానికి చెందిన ఎమ్మెల్యేకు కేబినెట్ బెర్త్ దక్కే అవకాశం ఉందన్న వార్తలు గట్టిగా వినిపిస్తున్నాయి. ఈ కోణంలో మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి పేరును పరిశీలనలో ఉంది. దాదాపు ఆయనకు ఖరారయ్యే అవకాశం ఉందంటున్నారు. ఇక ఎస్టీ సామాజికవర్గానికి చెందిన ఎమ్మెల్యేకు మంత్రివర్గంలో చోటు కల్పించే ఛాన్స్ ఉంది. ఈ కోణంలో ఒక్కరిద్దరి పేర్లు బలంగా తెరపైకి వస్తున్నాయి.ఇక ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి పరిగి ఎమ్మెల్యేతో పాటు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మంత్రి పదవి కోసం గట్టిగా ప్రయత్నాలు చేస్తున్నారు. సీనియర్ నేతలు కావటంతో?. వీరిలో ఒకరికి ఛాన్స్ దక్కవచ్చన్న టాక్ కూడా వినిపిస్తోంది. ప్రస్తుత కేబినెట్ లో మైనారీవర్గాలకు చెందిన మంత్రి లేరు. దీంతో విస్తరణలో తప్పకుండా మైనార్టీ కోటా నుంచి ఒకరికి ఛాన్స్ దక్కటం ఖాయంగా కనిపిస్తోంది.ఆరు ఖాళీలు మాత్రమే ఉండి? ఆశావాహులు ఎక్కువగా ఉండటంతో ఎవరికి ఛాన్స్ ఇవ్వాలనే దానిపై పార్టీ అధినాయకత్వం లోతుగా కసరత్తు చేస్తోంది. ఇప్పటికే పలుమార్లు పరిశీలించిన హైకమాండ్?. త్వరలోనే పలువురి పేర్లకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశం ఉంది. అవసరమైతే నాలుగు ఖాళీలను మాత్రమే భర్తీ చేసి? మరో రెండు ఖాళీలను తర్వాత భర్తీ చేసే అవకాశం ఉందన్న వాదన కూడా వినిపిస్తోంది. వీటిపై ఈనెలాఖారులోపు క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

# ప్రమాదంలో పాలిటిక్స్....

**హైదరాబాద్** ప్రమాదం అనేది తెలియకుండానే జరుగుతుంది. కానీ ప్రమాదంలోనూ రాజకీయాన్ని వెతుక్కునే వారు నేతలు. ఏ ప్రభుత్వం ఉన్నా ప్రమాదాలను ఎవరూ ఆపలేరు. పాలకులు ఎన్ని సమీక్షలు నిర్వహించినా, ఎన్ని చర్యలు చేపట్టినా అనుకోకుండా జరిగే ప్రమాదాలను ఆపడం ఎవరి తరమూ కాదు. కానీ మన రాజకీయ నేతలున్నారే.. వారికి పొలిటికల్ పుడ్డు కావాలి. ప్రమాదాన్ని ప్రమాదంలా చూడరు. అందులోనూ అధికార పార్టీ తప్పులను వెదికే ప్రయత్నాలు చేస్తుంటారు. వారి హయాంలో జరిగిన ప్రమాదాల సంగతిని మాత్రం గుర్తుకు రావు. ప్రమాద స్థలిని సందర్శించి ప్రభుత్వ వైఫల్యం అంటూ గొంతెత్తి అరవడం రాజకీయ నేతలకు ఒక ఫ్యాషన్ గా మారింది. ప్రమాదం జరిగినప్పుడు అన్ని రాజకీయ పార్టీలు బాధితులకు అండగా నిలవాలి. అవసరమైతే వారి పార్టీ నుంచి సాయాన్ని అందించాలి. అంతే తప్పించి ప్రమాద ఘటనను ప్రభుత్వంపై రుద్దే ప్రయత్నం చేయడంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. హైదరాబాద్ పాతబస్తీలో అగ్ని ప్రమాదం జరిగి దాదాపు పదిహేడు మంది నాలుగు కుటుంబాలకు చెందిన వారు మరణించారు. ఉమ్మడి కుటుంబం. వీరు వ్యాపారులుగా వచ్చి ఇక్కడ స్థిరపడి జీవనం సాగిస్తున్నారు. ప్రమాదం జరిగి బాధితులు ఒకవైపు రోదిస్తుంటే అది ప్రభుత్వ వైఫల్యమేనని అంటూ రాజకీయ నేతలు మాట్లాడటం విడ్డూరంగా ఉంది. ఎందుకంటే ప్రభుత్వం కావాలని ఆ ప్రమాదం చేసినట్లే మాట్లాడటం విచిత్రంగా ఉంది. హైదరాబాద్ పాతబస్తీలో ఘటన జరిగినను సందర్శించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కూడా ఒకరకంగా రాజకీయంగా వ్యాఖ్యానించడం ఆశ్చర్యం కలిగించింది. కిషన్ రెడ్డి సాధారణంగా ఎప్పుడూ నోరు జారరు. చాలా ఆచితూచి మాట్లాడతారు. అలాంటి కిషన్ రెడ్డి సహాయ కార్యక్రమాలను అందించడంలో అగ్నిమాపక సిబ్బంది వెంటనే రాలేదన్నారు. అలాగే వారు వచ్చినా నీరు కూడా లేవని, ఆక్సిజన్ కొరత కూడా అగ్నిమాపక సిబ్బంది వద్ద లేవంటూ కిషన్ రెడ్డి అనడం కొంత ఇబ్బందికరంగా అనిపించింది.

సహాయక చర్యలను ముమ్మరం చేయాలని అనొచ్చు.అలాగే క్షతగాత్రులకు మెరుగైన వైద్య సౌకర్యం అందించాలని కోరవచ్చు. అంతేకాని ప్రభుత్వ సంస్థల ఆలస్యమే ప్రమాద తీవ్రతకు కారణమని అనడం సరికాదంటున్నారు. ఇక నిత్యం ప్రభుత్వంపై ఒంటికాలు మీద లేచే బీఆర్ఎస్ నేత హరీశ్ రావు ఒక అడుగు ముందుకేసి ఈ ప్రమాదానికి బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు. ప్రభుత్వం అగ్నిప్రమాద శాఖపై సమీక్షచేయకపోవడం, ప్రభుత్వం అలసత్వమే ఇన్నిప్రాణాలు పోవడానికి కారణమని అంటున్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత వరసగా అగ్నిప్రమాదాలు జరుగుతున్నాయన్న హరీశ్ రావుకు తమ ప్రభుత్వం అధికారంలో ఉండగా జరిగిన ప్రమాదాల గురించి మర్చిపోయినట్లుంది. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి ఇరవై ఐదు లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ లో అనేక చోట్ల అగ్నిప్రమాదాలు జరిగి పదులసంఖ్యలో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వంలోనూ మరణించారు. కానీ నాటి ప్రమాదాలను మర్చిపోయి నేడు ప్రభుత్వవైఫల్యమంటూ నిందించడం ఎంత వరకూ సబబని ప్రశ్నిస్తున్నారు.మరో వైపు కాంగ్రెస్ మాత్రం ప్రమాదంపై రాజకీయాలు చేయవద్దని కోరుతుంది.

# సిబిల్ స్కోరు నిబంధనలపై యువత ఫైర్

**హైదరాబాద్ :** రాజీవ్ యువ వికాసం స్కీమ్ దరఖాస్తుదారులకు 'సిబిల్ స్కోర్ టెన్షన్ పట్టుకుంది. దీని ఆధారంగానే బ్యాంకర్లు రుణాలు మంజూరు చేస్తే? తమ పరిస్థితేంటన్న భావనలో చాలా మంది ఉన్నారు. మరోవైపు సిబిల్ స్కోర్ ఆధారంగా ఎంపిక ఉండదని డిప్యూటీ సీఎం భట్టి ప్రకటన చేసినప్పటికీ? దరఖాస్తుదారుల్లో అనుమానాలు తొలగిపోవటం లేదు.రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు రాయితీలపై రుణ సదుపాయం అందించేందుకు ప్రభుత్వం? రాజీవ్ యువ వికాసం స్కీమ్ అమలు చేస్తోంది. ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ పథకానికి అన్ని జిల్లాల నుంచి భారీగా అప్లికేషన్లు అందాయి. ఏకంగా 15 లక్షలకుపైగా అప్లికేషన్లు వచ్చాయి. అర్హతలకు తగ్గటుగా? అందుబాటులో ఉన్న యూనిట్లకు దరఖాస్తు చేసుకున్నారు.మరోవైపు రాజీవ్ యువ వికాసం స్కీమ్ అర్హుల ఎంపిక ప్రక్రియపై తెలంగాణ సర్కార్ కసరత్తు కొనసాగుతోంది. ప్రస్తుతం మండల స్థాయిలో వెరిఫికేషన్ జరుగుతుండగా? ఆపై జిల్లా కమిటీలకు సిఫార్సు చేస్తున్నారు. ఆ తర్వాత అర్హుల జాబితాలను వెల్లడిస్తారు.ఇదిలా ఉంటే అర్హుల ఎంపికలో బ్యాంకర్లు సిబిల్ స్కోర్ ను ప్రధానంగా పరిగణనలోకి తీసుకుంటున్నారనే ప్రచారం జోరుగా జరుగుతోంది. సిబిల్ స్కోర్ బాగుంటేనే స్కీమ్ కు అర్హత లభించే అవకాశం ఉంటుందన్న వార్తలు వినిపిస్తున్నాయి. ఈ వార్తలతో చాలా మంది దరఖాస్తుదారులు ఆందోళనకు గురయ్యారు.సిబిల్ స్కోర్ నిబంధన వార్తల నేపథ్యంలో ఇటీవలనే రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క స్పందించారు. రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక సిబిల్ స్కోర్ ఆధారంగా జరుగుతుందని చేస్తున్న ప్రచారం అవాస్తవమని కొట్టిపారేశారు. ఇలాంటి వార్తలను నమ్మవద్దని కోరారు. జూన్ 2వ తేదీ నుంచి నియోజకవర్గాల వారీగా శాంక్షన్ లెటర్ల పంపిణీ జరుగుతుందన్నారు.ఉముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటన చేసినప్పటికీ సిబిల్ స్కోర్ నిబంధన అంశంపై ప్రచారం ఆగటం లేదు. సిబిల్ స్కోర్ 700 పైగా ఉండాలని? అలాంటి వారికే ప్రాధాన్యత ఉంటుందనే వార్తలు తెరపైకి రావడంతో నిరాశకు లోనవుతున్నారు.దరఖాస్తుదారుల బ్యాంక్ లావాదేవీల పరిశీలనతో పాటు పాన్ కార్డు ద్వారా వివరాలను సేకరిస్తున్నారు. గతంలో ఏమైనా రుణాలు తీసుకున్నారా..? తీసుకుంటే ఏ విధంగా రుణాల చెల్లింపు ప్రక్రియ జరిగింది..? వంటి అంశాలను కూడా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. బ్యాంకర్ల వైపు నుంచి పకడ్బందీగా ధ్రువపత్రాల పరిశీలన కొనసాగుతుండగా? సిబిల్ స్కోర్ ను కూడా ప్రమాణికంగా తీసుకుంటున్నారా..? అనే చర్చ జోరుగా జరుగుతోంది.సిబిల్ స్కోర్ అనేది ప్రతి ఒక్కరికి ఉండకపోవచ్చు. దీంతో చాలా మంది దరఖాస్తులు అయోమయానికి గరువుతున్నారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటన చేసినప్పటికీ? ఈ ప్రచారం మాత్రం ఆగటం లేదు. మరోవైపు లబ్ధిదారుల జాబితాల వెల్లడికి సమయం దగ్గరపడుతోంది. జూన్ 2న మంజూరు పత్రాలను అందజేస్తారు. సమయం దగ్గరపడుతున్న వేళ?. సిబిల్ స్కోర్ విషయంపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని పలువురు దరఖాస్తుదారులు కోరుతున్నారు?!సిబిల్ స్కోర్ వార్తలు ప్రచారమవుతున్న వేళ తెలంగాణ ప్రభుత్వం నుంచి స్పష్టమైన ప్రకటన ఉంటుందా..? దరఖాస్తుదారుల విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకుంటుందా..? అనేది ఉత్కంఠగా మారింది?!

## దర్శనం కోసం మహబూబ్‌నగర్

# భక్తుల న్యాయపోరాటం?

### - వినియోగదారుల కమిషన్ తీర్పుతో దిగొచ్చిన టీటీడీ

**మహబూబ్ నగర్ :** కోవిడ్ కారణంగా శ్రీవారి సేవల్లో పాల్గొన లేకపోయిన భక్తులకు వినియోగదారుల కమిషన్ తీర్పుతో న్యాయం జరిగింది. మేల్‌చాట్ వస్త్ర సేవకు బదులు బ్రేక్ దర్శనంలో పాల్గొనడానికి అవకాశం కల్పిస్తామన్న టీటీడీపై భక్తులు న్యాయపోరాటం చేశారు. చివరకు కమిషన్ హెచ్చరికతో తప్పు దిద్దుకున్నారు.తిరుమల శ్రీవారి సన్నిధిలో నిర్వహించే తిరుప్పావడ, మేల్‌ఛాట్ వస్త్ర సేవల్లో పాల్గొనడానికి తీవ్రమైన పోటీ ఉంటుంది. ఈ క్రమంలో 2021లో సేవల్లో పాల్గొనేందుకు 2008లో ఓ భక్తుడు దరఖాస్తు చేసుకున్నాడు. టీటీడీ లక్కీ డ్రాలో అతనికి అవకాశం దక్కింది.కోవిడ్ కారణంగా తిరుమలలో సేవల్ని రద్దు చేయడంతో ఆ భక్తుడికి మేల్‌ఛాట్ వస్త్ర సేవల్లో పాల్గొనే అవకాశం దక్కలేదు. కోవిడ్ ఆంక్షల కారణంగా ఆర్జిత సేవల్ని రద్దు చేయడంతో ఆ తర్వాతి కాలంలో తిరుప్పావడం, మేల్‌ఛాట్ సేవల్లో పాల్గొనేందుకు అనుమతించలేమని టీటీడీ తేల్చేసింది.టీటీడీ తీరుపై మహబూబ్‌నగర్‌కు చెందిన భక్తుడు విని యోగదారుల కమిషన్‌ను ఆశ్రయించి విజయం సాధిం చారు. తెలంగాణలోని మహబూబ్‌నగర్‌కు చెందిన వ్యాపారవేత్త శెట్టి చంద్రశేఖర్ దంపతులతో పాటు, వారి కుమా రుడు, కోడలు తిరుమల శ్రీవారికి ప్రతి గురువారం నిర్వహించే తిరుప్పావడ, శుక్రవారం నిర్వహించే మేల్ చాట్ వస్త్ర సేవల్లో పాల్గొనేందుకు దరఖాస్తు చేసుకున్నారు.2008 నవంబరు 26న రూ.21,250తో టీటీడీ పేరిట డీడీ తీసి లేఖతో సహా తిరుమల పేష్కార్ కార్యాలయానికి దరఖాస్తు చేసుకున్నారు. స్లాట్ బుకింగ్ ప్రకారం 2021 సెప్టెంబరు 10న సేవల్లో పాల్గొనేందుకు వారికి సేవల్ని కేటాయించారు. 2021లో వారికి కేటాయించిన స్లాట్ బుకింగ్ కోవిడ్ కారణంగా రద్దు చేశామని, దాని స్థానంలో వారికి బ్రేక్ దర్శనానికి అవకాశం కల్పిస్తామని టీటీడీ అధికారులు తెలిపారు.తిరుప్పావడ, మేల్‌చాట్ వస్త్ర సేవల కోసం దాదాపు 12ఏళ్లు ఎదురు చూశామని టీటీడీ ప్రతిపాదన సహేతుకంగా లేదంటూ చంద్రశేఖర్ మహబూబ్ నగర్ జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్‌లో ఫిర్యాదు చేశారు. భక్తుల దరఖాస్తు మేరకు శ్రీవారి సేవల్లో పాల్గొనే అవకాశం కల్పించాలని, అలా కాకుంటే రెండు జంటలకు రూ.10 లక్షల చొప్పున చెల్లించాలని కమిషన్ న్యాయమూర్తి ఎం. అనూరాధ 2024 మే 8న తీర్పునిచ్చారు.జిల్లా కమిషన్ తీర్పును టీటీడీ సవాల్ చేసింది. రాష్ట్ర వినియోగ దారుల కమిషన్‌ను ఆశ్రయించడంతో వివాదాన్ని జిల్లా కమిషన్‌లోనే తేల్చుకోవాలని సూచించింది. మే 15న జరిగిన విచారణలో గతంలో ఇచ్చిన తీర్పునకు కట్టుబడి ఉంటారో, తీర్పులో 50% డిపాజిట్ చేస్తారో తేల్చుకోవాలని న్యాయమూర్తి ఆదేశించారు. కమిషన్ ఆదేశాలతో చంద్రశేఖర్ దంపతులతో పాటు అతని కొడుకు, కోడలికి ఆగస్టు 14, 15 తేదీల్లో శ్రీవారి సేవల్లో పాల్గొనేందుకు అవకాశం కల్పిస్తూ టికెట్లను పంపారు.

# చర్లపల్లి కష్టాలు ఇంతింత కాదయా

**హైదరాబాద్ :** సికింద్రాబాద్, హైదరాబాద్, కాచిగూడ స్టేషన్లలో రద్దీని తగ్గించడానికి చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇక్కడి నుంచి పలు బయల్దేరి చివరగా ఇక్కడే ఆగుతున్నాయి. ఇంతవరకు బాగానే ఉన్నా.. ప్రయాణికులు మాత్రం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని.. దేశంలోని ఇతర ప్రాంతాలకు విస్తృతమైన కనెక్టివిటీని అందించేలా చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను అభివృద్ధి చేశారు. ప్రధానంగా సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడలో రద్దీని తగ్గించడానికి దీన్ని అత్యాధునికంగా తీర్చిద్దారు. దాదాపు రూ.430 కోట్ల వ్యయంతో అత్యాధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేశారు. అలాగే ఇక్కడి నుంచి కొన్ని రైళ్లను నడుపుతున్నారు. కానీ.. ప్రయాణికులు మాత్రం అసౌకర్యానికి గురవుతున్నారు. అందుకు కారణాలు ఇలా ఉన్నాయి.చర్లపల్లి రైల్వే స్టేషన్ సిటీకి దూరంగా ఉంది. స్టేషన్ నగరం వెలుపల ఉండటంతో చేరుకోవడం కష్టంగా ఉందని ప్రయాణికులు చెబుతున్నారు. బస్సులు, ఆటోలు తగినంత సంఖ్యలో అందుబాటులో ఉండటం లేదని అంటున్నారు.చర్లపల్లికి మెట్రో స్టేషన్లు కూడా చాలా దూరంలో ఉన్నాయి. దీంతో మెట్రోలో రావడం కూడా కష్టంగా ఉందని ప్రయాణికులు అంటున్నారు. అటు కేవలం కొన్ని ఎంఎంటీఎస్ రైళ్లు మాత్రమే నడుస్తున్నాయి. ప్రైవేట్ క్యాబ్‌లు, ఆటోలు అందుబాటులో ఉండటం లేదు. ఉన్నా.. ఎక్కువ ఛార్జీలు వసూలు చేస్తున్నారని ప్రయాణికులు చెబుతున్నారు.చర్లపల్లికి ఏ రైలు ఎప్పుడు వస్తుందో తెలియక ఇబ్బంది పడుతున్నామని.. ప్రయాణికులు చెబుతున్నారు. స్టేషన్‌కు వెళ్లే రోడ్లు సరిగా లేకపోవడంతో.. ప్రయాణం కష్టంగా ఉందని అంటున్నారు. రాత్రి వేళల్లో స్టేషన్ పరిసరాలు అంతగా సురక్షితంగా ఉండటం లేదు అనే భావన ప్రయాణికుల్లో ఉంది.వెస్టర్న్ హైదరాబాద్‌లోని గచ్చిబౌలి, రాయదుర్గం వంటి ప్రాంతాల నుంచి చర్లపల్లికి చేరాలంటే గంటన్నర.. రెండు గంటలు పడుతోందని ప్రయాణికులు చెబుతున్నారు. ఆటో, క్యాబ్ ఖర్చు ట్రైన్ టికెట్ల కంటే ఎక్కువ అవుతోందని అంటున్నారు.చర్లపల్లి నుంచి బయల్దేరే రైళ్లు భువనగిరి, వరంగల్ వైపు వెళుతున్నాయి. దాదాపు 18 రైళ్లు బయల్దేరి.. వివిధ ప్రాంతాలకు వెళుతున్నాయి. కృష్ణా ఎక్స్‌ప్రెస్‌లో ఆదిలాబాద్ నుంచి చర్లపల్లికి రైలు టికెట్ సెకండ్ సిటింగ్ రూ.175, స్లీపర్ రూ.295 ఉంది. ఆ రైలులో చర్లపల్లిలో దిగాక ఆటో, క్యాబ్‌లో తక్కువ దూరం వెళ్లాలన్నా.. రూ.300 దాకా ఖర్చు పెట్టాల్సి వస్తోందని ప్రయాణికులు వాపోతున్నారు. రాత్రి అయితే.. ఈ ఛార్జీలు మరీ ఎక్కువ ఉంటున్నాయని చెబుతున్నారు.వరంగల్, ఆంధ్రప్రదేశ్ వైపు వెళ్లే రైళ్లకు బదులుగా.. ముంబయి, పుణే, బెంగళూరు వైపు వెళ్లే రైళ్లను.. చర్లపల్లి నుంచి నడిపిస్తే ప్రయోజనం ఉంటుందని ప్రయాణికులు అభిప్రాయపడుతున్నారు.పలు రైళ్లను చర్లపల్లి నుంచి నడపడం వల్ల సమస్యలు వస్తున్నాయని.. కొందరు ఎంపీలు సౌత్ సెంట్రల్ రైల్వే దృష్టికి తీసుకెళ్లారు. కృష్ణా ఎక్స్‌ప్రెస్‌ను గతంలో మాదిరి సికింద్రాబాద్ స్టేషన్ మీదుగా నడిపించాలని ఆదిలాబాద్ ఎంపీ కోరారు. సికింద్రాబాద్‌కు వెళ్లకపోవడం వల్ల ఆదిలాబాద్ నుంచి వచ్చేవారు ఇబ్బంది పడుతున్నారని వివరించారు.

# మూడు రైల్వే స్టేషన్‌లు ప్రారంభానికి శ్రీకారం

**వరంగల్ :** తెలంగాణ రాష్ట్రంలోని మూడు ప్రధాన రైల్వే స్టేషన్లు సరికొత్త రూపు సంతరించుకున్నాయి. హైదరాబాద్‌లోని బేగంపేట, వరంగల్, కరీంనగర్ రైల్వే స్టేషన్ల ఆధునీకరణ పనులు పూర్తయ్యాయి. ఈ స్టేషన్లను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మే 22న వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా, దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఈ స్టేషన్ల చిత్రాలను సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్'లో పంచుకున్నారు. అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ (ఏబీఎస్ఎస్) నిధుల ద్వారా చేపట్టిన పనులతో ఈ స్టేషన్లు విమానాశ్రయాల తరహాలో అత్యాధునిక హంగులతో ప్రకాశిస్తున్నాయి. స్టేషన్ల వెలుపలి, లోపలి భాగాలలో ప్రయాణికుల సౌకర్యార్థం ఆధునిక సదుపాయాలు ఏర్పాటు చేశారుకరీంనగర్ రైల్వే స్టేషన్‌లో దాదాపు రూ. 26.64 కోట్ల వ్యయంతో రెండేళ్ల క్రితం ప్రారంభమైన ఆధునీకరణ పనులు దాదాపుగా పూర్తయ్యాయి. ఈ స్టేషన్‌ను పూర్తిగా మెరుగుపరిచారు. ప్రయాణికులు ఒక ప్లాట్‌ఫారమ్ నుండి మరొక ప్లాట్‌ఫారమ్‌కు వెళ్లేందుకు మెట్లు ఎక్కే శ్రమను తగ్గించేందుకు ఎస్కలేటర్లు, లిఫ్టులు ఏర్పాటు చేశారు. విశాలమైన వేచి ఉండే ప్రాంతాలు, పరిశుభ్రమైన ప్లాట్‌ఫారమ్‌లు, ఆధునిక మరుగుదొడ్లు, మెరుగైన లైటింగ్, టికెట్ కౌంటర్లు, లాకర్ గదులు, తాగునీటి సౌకర్యం, ఏటీఎంలు, డిజిటల్ డిస్‌ప్లేలు, సీసీటీవీ కెమెరాలు వంటి అనేక సౌకర్యాలను అందుబాటులోకి తెచ్చారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ రైల్వే స్టేషన్ వద్ద మీడియాతో మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశవ్యాప్తంగా 102 రైల్వే స్టేషన్లను ఒకేసారి ప్రారంభిస్తారని తెలిపారు. తెలంగాణలో ఎంపికైన మూడు స్టేషన్లలో కరీంనగర్ ఉండటం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. కరీంనగర్ స్టేషన్ అద్భుతంగా మారిందని.. త్వరలోనే జమ్మికుంట రైల్వే స్టేషన్‌ను కూడా ఆధునీకరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.తీగలగుట్ట ఆర్వోబీ పనులు కూడా వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. బడ్జెట్ కంటే అదనంగా మరో రూ.2 కోట్లు వెచ్చించి రోడ్లు, ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నామని, నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేసి ప్రారంభిస్తామని చెప్పారు. అలాగే.. ఉప్పల్ ఆర్వోబీ పనుల్లో జాప్యంపై కాంట్రాక్టర్ మరియు అధికారులను మందలించామని ఆయన పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద దేశవ్యాప్తంగా రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తోంది. ఈ పథకం కింద ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, స్టేషన్లను ఆధునీకరించడం వంటి పనులు చేపడుతున్నారు.ప్రయాణికులకు సౌకర్యవంతమైన వేచి ఉండే ప్రాంతాలు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, ఉచిత వై-ఫై సదుపాయం కల్పించడం. దివ్యాంగుల కోసం ప్రత్యేక సౌకర్యాలు, లిఫ్టులు, ఎస్కలేటర్లు ఏర్పాటు చేయడం.స్టేషన్లలో ప్రయాణికుల సమాచార వ్యవస్థను మెరుగుపరచడం, పర్యావరణ అనుకూలమైన పద్ధతులను అవలంబించడం, నీటి సంరక్షణ, వ్యర్థాల నిర్వహణ వ్యవస్థలను ఏర్పాటు చేయడం వంటివి వీటిలో భాగంగా ఉంటాయి. తెలంగాణలో అమృత్ భారత్ పథకం కింద ఎంపికైన రైల్వే స్టేషన్లలో ముఖ్యంగా.. సికింద్రాబాద్, బేగంపేట్, కాచిగూడ, వరంగల్, ఖమ్మం, కరీంనగర్, నిజామాబాద్, మహబూబ్‌నగర్, రామగుండం, నల్గొండ, మిర్యాలగూడ, జనగాం, భువనగిరి, మధిర, యాదాద్రి వంటి స్టేషన్లు ఉన్నాయి. అయితే వీటిలో వరంగల్, కరీంనగర్, బేగంపేట్ రైల్వే స్టేషన్ల పనులు పూర్తయ్యాయి. అమృత్ భారత్ పథకం కింద దేశవ్యాప్తంగా 1309 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేయడానికి ఎంపిక చేశారు.

## నేడు ప్రపంచ తూనికలు,

# కొలతల దినోత్సవం




( పెండ్యాల రామ్ కుమార్, మంథని ) ప్రపంచ తూనికలు, కొలతల దినోత్సవం ప్రతి ఏట మే 20న ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారు. 1875 సంవత్సరం మే 20న ప్రపంచ తూనికలు, కొలతల శాఖ స్థాపించినందువల్ల ఈ దినోత్సవంను జరుపుకుంటున్నారు. 1875, మే 20న ప్రపంచంలోని 51 దేశాల ప్రతినిధులతో అమెరికాలోని శాన్ ఫ్రాన్సిస్కోలో ఒక సమావేశం జరిగింది. దాంతో మే 20వ తేదీని తూనికలు, కొలతల దినోత్సవంగా అమల్లోకి తీసుకొచ్చారు. కొనుగోలుదారులు, వినియోగదారుల రక్షణ కోసం, వారిని మోసాల నుంచి కాపాడేందుకు వివిధ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం,వినియోగదారులు కొనుగోలు చేసే ప్రతి వస్తువు, పొందే సేవలు నాణ్యమైనవేనన్న నమ్మకం కలిగించడం ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం.

# నేడు ప్రపంచ తేనెటీగ దినోత్సవం

**( పెండ్యాల రామ్ కుమార్, మంథని )**

ప్రపంచ తేనెటీగ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మే 20న ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు. జీవావరణవ్యవస్థలో తేనెటీగలు, ఇతర పరాగరేణు సంపర్క కారకాల పాత్రను గుర్తుచేసుకోవడంకోసం తేనెటీగల తొలి అధ్యాపకుడిగా, తొలి గ్రంథ రచయితగా పేరొందిన అంథొన్ జంసా గుర్తుగా ఆయన జన్మదినమైన మే 20 రోజున ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. 1934, మే 20న తేనెటీగల పెంపకంలో నిపుణుడైన అంథొన్ జంసా స్లొవేనియాలో జన్మించాడు. 2017, డిసెంబరులో ఐక్యరాజ్య సమితి సభ్య దేశాలు, మే 20ను ప్రపంచ తేనెటీగ రోజుగా గుర్తించాలన్న స్లొవేనియా ప్రతిపాదనను అమోదించాయి. మానవాళికి ఎంతో మేలు చేసున్న తేనెటీగలను కంటికి రెప్పలా కాపాడుకోవాలన్న ఉద్ధేశ్యంతో ఐక్యరాజ్యసమితి ఈ దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించింది. 2018, మే 20న తొలిసారిగా ప్రపంచ తేనెటీగ దినోత్సవం జరుపబడింది. తేనెటీగలు పూవుల్లోఉన్న తీయని మకరందాన్ని గ్రహించి తేనేపట్టులో పొదుపు చేస్తుంది. మానవులు మార్కెట్ లో తేనెనుఅధిక ధరకు అమ్ముతారు. సురక్షిత ఆరోగ్యం కొరకుతేనెను వాడుతారు. తేనెటీగల సంరక్షణ, యాజమాన్యం అనే అంశాలపై సదస్సులు నిర్వహిస్తారు.క్షేత్ర పర్యటనలో భాగంగా తేనెటీగలను పెంచే విధానం, తీసుకోవాల్సిన జాగ్రత్తలు పొలంలో ప్రత్యక్షంగా చూపిస్తారు. తేనె తయారీ విధానం, తేనెలో ఉండే పోషక విలువలు వాటి




# ఓ అండ్ ఎం పనులపై మంత్రి నిమ్మల రామానాయుడు సమీక్ష

**అమరావతి** ఓ అండ్ ఎం పనుల పై ఎమ్మెల్యేలు, ఇరిగేషన్ అధికారులతో, మంత్రి నిమ్మల రామానాయుడు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేలు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయి ప్రసాద్, కడా కమిషనర్ రాంసుందర్ రెడ్డి, ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరావు, ఈఎన్సీ నరసింహామూర్తి, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సిఈ లు, ఎస్ఈ లు మరియు ఇతర ఉన్నత్తాధికారులు హాజరయ్యారు. మంత్రి మాట్లాడుతూ వందల,వేల కోట్లు పెట్టి ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, కాలువలు, డ్రైన్స్, నిర్మిస్తే గత ప్రభుత్వం మెయింటెన్స్ కూడా లేకుండా గాలికొదిలేసింది. ఇరిగేషన్ పనులు, నిర్వహాణ మరియు మరమ్మత్తుల కోసం చంద్రబాబు విడుదల చేసిన రూ.344కోట్లు సద్వినియోగం చేసుకునేలా ఎమ్మెల్యేలు, ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించాం. తూడు, గుర్రపుడెక్క, పూడికతీత వంటి అత్యవసర పనులు కోసం 10లక్షలు దాటితే, కాలయాపన లేకుండా, 7 రోజుల్లోనే పూర్తయ్యేలా, షార్ట్ టెండర్లు పిలవాలని ఆదేశించాం. రూ.10లక్షల లోపు ఉన్న పనులను, సాగు నీటి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టుకోవచ్చు.

గత ప్రభుత్వంలో కనీసం కాలువల్లో తట్ట మట్టి తీయకపోగా, షట్టర్లు,డోర్లు, గేట్లకు మరమ్మత్తులు చేయకపోగా, గ్రీజు కూడా పెట్టలేదు. గత ప్రభుత్వం తప్పిదాలను సరిచేసుకుంటూ, ఇరిగేషన్ రంగాన్ని గాడిలో పెడుతున్నాం. 2025 ఖరీఫ్ ప్రారంభానికి ముందు మే నెలాఖరుకు పూర్తయ్యే లక్ష్యంగా నిర్వహాణ మరియు మరమ్మత్తు పనులను చేపట్టాలని అన్నారు. పనులను సకాలంలో పూర్తిచేయడానికి చీఫ్ ఇంజనీర్లు, సూపరిండెంట్ ఇంజనీర్లు నిరంతరంగా పర్యవేక్షణ చేయాలని అన్నారు.

# అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టండి

**- డిఆర్వో ఎం లక్ష్మీ నరసింహం**



విజయవాడ (ప్రశ్న న్యూస్) అర్జీదారుడు సంతృప్తి చేందేలా స్పష్టమైన సమాచారంతో ఆర్జీలను పరిష్కరించడంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం. లక్ష్మీ నరసింహం అన్నారు. పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ పీజీఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. లక్ష్మీ నరసింహం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా డిఆర్వో మాట్లాడుతూ ప్రజల నుండి స్వీకరించిన ఆర్జీలకు సంబంధించి ఆయా శాఖల అధికారులు కింది స్థాయి సిబ్బంది నుండి స్పష్టమైన సమాచారం తీసుకుని అర్జీలు పునరావృతం కాకుండా సమస్యలను పరిష్కరించి అర్జిదారులను సంతృప్తి పరచడమే లక్ష్యంగా అధికారులు కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ పీజీఆర్ఎస్ కార్యక్రమం పై ప్రజలు అనేక ఆశలు పెట్టుకున్నారన్నారు. సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకువస్తే పరిష్కారం లభిస్తుందనే ఆశతో ప్రజలు ఎండ వేడిమిని సైతం లెక్కచేయక సుదీర ప్రాంతాల నుండి తరలి వచ్చి సమస్యలపై ఆర్జీలను సమర్పిస్తున్నారన్నారు. వారి ఆశలను నేరవేర్చి సమస్యలకు పరిష్కారం చూపడంలో జవాబుదారితనంతో అర్జీలను పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం. లక్ష్మీ నరసింహం అన్నారు. రెవెన్యూ శాఖకు సంబంధించి 23, ఎంఏయుడి 8, పంచాయతీరాజ్ 5, సర్వే 5, పౌరసరఫరాలు 4, పోలీస్ శాఖకు 3, డిఆర్డిఏ 2, వైద్య 2, కోఆపరేటివ్ 2, హౌసింగ్, ఏపిసిపిడిసిఎల్, డ్వామా, విద్య, దేవాదాయ శాఖ, అటవీ, జలవనరులు, సమగ్ర శిక్ష, ఎస్సీ కార్పోరేషన్‌కు సంబంధించిన ఒక్కొక్క అర్జీతో కలిపి మొత్తం 63 అర్జీలను స్వీకరించడం జరిగిందని ఇందులో 25 అర్జీలను స్వయంగాను 38 అర్జీలను అన్‌లైన్ ద్వారా స్వకరించిన్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి ఎం. లక్ష్మీ నరసింహం తెలిపారు.

# సమస్యకు తప్పక పరిష్కారం లభిస్తుందనే

# భరోసా అధికారులు కల్పించాలి

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ప్రజా సమస్యల పరిష్కారమే విజన్ ఏ 2047 లక్ష్యాల సాధనలో తొలిమెట్టు**

**నిబద్ధతతో, నాణ్యతతో అర్జీలను పరిష్కరించాలి.**

**అర్జీల పరిష్కారంలో సంతృప్తి అనేది అత్యంత ప్రధానం.**

జగ్గయ్యపేట (ప్రశ్న న్యూస్) రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక పీజీఆర్ఎస్ ద్వారా అందిన అర్జీల పరిష్కారంలోనూ సంక్షేమం, అభివృద్ధిలోనూ జిల్లాను నెంబర్ 1గా నిలిపేందుకు అధికారులు కృషిచేయాలని, ప్రతి అర్జీని సకాలములో నాణ్యవంతంగా పరిష్కరించాలని.. విజన్ ఏ 2047 లక్ష్యాల సాధనలో ప్రజా సమస్యల పరిష్కారమే తొలి మెట్టని జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ అన్నారు. సోమవారం నిర్వహించే జిల్లాస్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం జగ్గయ్యపేట బి. కన్వెన్షన్ లో నిర్వహించారు. ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)తో కలసి జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ నందిగామ డివిజన్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం విజయవాడలో జిల్లాస్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని.. అయితే వేసవి నేపథ్యంలోనూ అదేవిధంగా డివిజన్ స్థాయిలో కూడా ప్రణాళిక ప్రకారం జిల్లాస్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమాలను నిర్వహించాలనే ఉద్దేశంతో సోమవారం జగ్గయ్యపేటలో జిల్లాస్థాయి పీజిఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. నిర్దిష్ట గడువులోగా సమస్యను పరిష్కరించడం ఎంత ప్రధానమో అర్జీదారుడు సంతృప్తి చెందేలా సమస్యను పరిష్కరించడం అంతే ప్రధానమని, అర్జీల పరిష్కార సంతృప్తి స్కోర్ ను పెంచేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. రెవెన్యూ సమస్యలకు సంబంధించి అధిక అర్జీలు అందుతున్నాయని వీటిపై ప్రత్యేక దృష్టిసారించి పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి పీజీఆర్ఎస్ కార్యక్రమంపై ప్రత్యేకంగా దృష్టి సారించారని క్రమం తప్పకుండా ప్రతి అంశంపైనా సమీక్ష నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. తహసీల్దార్లు ఎంపీడీవోలు, సర్వేయర్లు తదితరులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేసి ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించే అధికారులు సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమస్య పరిష్కార సామర్థ్యం అనేది పాలనపై ప్రజల్లో విశ్వాసం పెంచుతుందని, ప్రతి అర్జీని పారదర్శకత, జవాబుదారీతనంతో పరిష్కరించాలన్నారు.

**మొత్తం 461 అర్జీలు:** మొత్తం 461 అర్జీలు స్వీకరించగా వీటిలో నందిగామ మండలానికి చెందినవి 38, చందర్లపాడు నుంచి 8, వీరుల్లపాడు నుంచి 4, కంచికచర్ల నుంచి 8, పెనుగంచిప్రోలు నుంచి 56, వత్సవాయి నుంచి 44, జగ్గయ్యపేట మండలం నుంచి 222 అర్జీలు రాగా మిగిలినవి ఇతర మండలాల నుంచి వచ్చాయని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి వారం రోజుల్లోగా కార్యాచరణ నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, నందిగామ ఆర్డీవో కె. బాలకృష్ణ, డి.ఆర్.డి.ఎ పీడీ ఏఎన్వీ నాంచారరావు, డీపీవో పి.లావణ్య కుమారి, డీఎస్పీలు ఏబీజీ తిలక్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**రెవెన్యూ సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి:** ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ప్రజల సమస్యలను సావధానంగా విని అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సత్వరం



పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని నియోజకవర్గ ప్రజలు విజయవాడ వెళ్లనవసరం లేకుండా సోమవారం జగ్గయ్యపేటలో జిల్లాస్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం చాలా ఆనందం కలిగిస్తోందని జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్న అనంతరం ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ విలేకరులతో మాట్లాడుతూ వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారుల సమక్షంలోనే అర్జీలు స్వీకరించి వాటి తక్షణ పరిష్కారానికి జిల్లా అధికార యంత్రాంగానికి స్పష్టమైన మార్గనిర్దేశం చేయడం జరిగిందన్నారు. పెన్షన్ల మంజూరు, ఇంటి స్థలం మంజూరు, ఉపాధి కల్పన తదితరాలపై ప్రజలు అర్జీలు సమర్పించడం జరిగిందని.. నిర్దిష్ట గడువులోగా అర్జీలను పరిష్కరించడం జరుగుతుందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేకంగా దృష్టిసారించినట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే బీ కన్వెన్షన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చెత్త నుంచి సంపద సృష్టి, వర్మీ కంపోస్ట్, ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ స్టాళ్లను పరిశీలించి

# పీఎం జన్ మన్ గ్రౌండింగ్ బాగా జరగాలి

**శ్యామలాంబ జాతరలో ఎటువంటి సమస్యలు తలెత్తరాదు**

**జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్**



పార్వతీపురం( ప్రశ్న న్యూస్) జిల్లాలో పీఎం జన్ మన్ కింద నిర్మిస్తున్న గృహ నిర్మాణ పనులు మరింత వేగవంతం కావాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు గ్రౌండింగ్ కాని గృహాలను వెంటనే గ్రౌండింగ్ చేయాలని, మొత్తంగా పీఎం జన్ మన్ పనులు జిల్లాలో బాగా జరగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రాయోజిత కార్యక్రమాలైన పీఎం జన్ మన్, పీఎం సూర్య ఘర్ పథకాలు మరింత జోరుగా జరగాలని పేర్కొన్నారు. ఈ రెండు కార్యక్రమాలకు లబ్ధిదారులు ముందుకు వచ్చేలా అధికారులు చొరవ చూపాలని తెలిపారు. జిల్లాలో ఉపాధి హామీ పథకంలో కొన్ని రహదారులను, అలాగే పీఎంజిఎస్వై కింద కొన్ని రహదారులను మంజూరుచేశామని అన్నారు. వాటి పనులు వేగవంతం కావాలని, చెక్ డ్యామ్ పనులు మరింత పురోగతి సాధించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు వారి మండలాల్లోని అంగన్వాడీ కేంద్రాల సందర్శన, గ్రామాల్లోని సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టడం, గృహ నిర్మాణాల లే అవుట్లను సందర్శించి స్థితిగతులను పరిశీలించడం, మొదటి బుధవారం రోజున అనిమియా యాక్షన్ కమిటీలో పాల్గొని రక్తహీనత నివారణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అందుబాటులో ఉన్న ట్రాక్టర్లను, చెత్త వాహనాలను వినియోగించాలని, లేదంటే చర్యలు తప్పవని అన్నారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహణకు సంబందించిన ఏర్పాట్లను పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. సాలూరులో ప్రారంభమైన శ్యామలాంభ అమ్మవారి జాతర ఘనంగా జరగాలని, ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వరాదని కలెక్టర్ పేర్కొన్నారు. జాతర ముగిసేవరకు ప్రజలకు, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగరాదని, అధికారులకు అప్పగించిన విధులను తూ.చ పాటించాలని తేల్చిచెప్పారు. ముఖ్యంగా తాగునీరు, విద్యుత్, పారిశుద్యం విషయంలో ఎటువంటి లోటుపాట్లు ఉండరాదని స్పష్టం చేశారు. జిల్లావ్యాప్తంగా గల న్యాయస్థానాల్లో కనీస మౌలిక వసతులు తప్పనిసరిగా ఉండాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీచేసిందని, అందులో భాగంగా ప్రతి కోర్టు పరిధిలో తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులను ఏర్పాటుచేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోబిక, ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, కెఆర్ఆర్సీ ప్రత్యేక ఉప కలెక్టర్ డా. పి.ధర్మచంద్రా రెడ్డి, డిఆర్డిఏ పీడి ఎం.సుధారాణి, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడపడుచు పెళ్లికి అండగా మై

# వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ అండగా...!

**- రూ.11,116,50 కిలోల బియ్యం,పట్టుచీర వితరణ**

**- ట్రస్ట్ సభ్యులకు గాయత్రి తల్లి కృతజ్ఞతలు**

వేములవాడ, (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, చిన్న బోనాల గ్రామానికి చెందిన పత్తిపాక సాగర్-పద్మ దంపతుల కూతురు గాయత్రి వివాహం ఈ నెల 23న జరగనున్న నేపథ్యంలో "మై వేములవాడ" చారిటబుల్ ట్రస్టు ఆదరణ చూపింది. మగ దిక్కులేని కుటుంబానికి చెందిన గాయత్రి పెళ్లి ఖర్చులకు తోడ్పాటుగా ట్రస్టు ద్వారా రూ.11,116 నగదు, 50 కిలోల బియ్యం, ఒక పట్టుచీర అందించారు.

పెళ్లి ఖర్చుల నేపథ్యంలో అమ్మాయి బంధువులు దాతల సహాయం కోరగా, ట్రస్టు వాట్సప్ గ్రూపులలో పోస్ట్ చేయడంతో పలువురు దాతలు స్పందించారు. ఇందులో భాగంగా పీర్ మహమ్మద్, రఘురాం ట్రేడర్స్, కైలాష్ వ్యాస్ బియ్యం అందించగా, విశాల షాపింగ్ మాల్ వేములవాడ నుంచి పట్టుచీరను వితరణ చేశారు.ఈ సహాయాన్ని సోమవారం గాయత్రి తల్లి పద్మకు అందజేశారు. ఈ సందర్భంగా పద్మ మాట్లాడుతూ, "వేములవాడ నుండి వచ్చి మా అమ్మాయి పెళ్లికి మద్దతుగా నిలిచిన మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు సభ్యులను జీవితాంతం మర్చిపోలేము" అని హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ట్రస్టు సభ్యుడు డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ,

"వాట్సాప్ గ్రూపులలో సమాచారం పోస్ట్ చేసిన వెంటనే దాతలు స్పందించారు. వారికి పేరుపేరునా కృతజ్ఞతలు" అని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్, సభ్యులు డాక్టర్ రవీందర్, వొడ్యాల వేణు, పొలాస



రాజేందర్, పసుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్‌లో "మీకోసం"

# అవగాహన కార్యక్రమం




బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని మల్లాపూర్ గ్రామంలో సోమవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "మీకోసం" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు సైబర్ నేరాల తీవ్రత, వాటి నివారణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, 'షీ టీమ్స్' సేవల ఉపయోగం, అలాగే అత్యవసర పరిస్థితుల్లో '100' డయల్ సేవ ఎలా ఉపయోగపడుతుందనే అంశాలపై ఆయన అవగాహన కల్పించారు.పోలీసుల ఈ కార్యాచరణ గ్రామస్థులలో చట్టపరమైన సమాచారాన్ని పెంచే దిశగా మంచి ప్రతిస్పందనను సాధించింది.

# ఆటో రిక్షాలకు అనుమతి ఇవ్వండి

# సిఐటియు అధ్యక్షుడు కృష్ణమూర్తి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్ ) తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం ఏమనగా రంగారెడ్డి జిల్లాలోని ఆటో రిక్షాలను ప్యాసింజర్ ఆటో రిక్షాలను వెంటనే కట్టింగ్ పెట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని సిఐటియు ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు కృష్ణమూర్తి పేర్కొన్నారు. గతంలో ఉన్న ప్రభుత్వం రాజశేఖర్ రెడ్డి ఇవి హైదరాబాద్ కిందన నడుస్తాయి వీటి కూడా అన్ని సదుపాయాలు ఉంటాయి అని చెప్పి ఎప్పుడో జరిగింది ఈ ఆటోలో వెంటనే 5200 ఆటోలు ఉప్పల్ రిజిస్ట్రేషన్ నాటోల్లు కట్టింగ్లో పెట్టి వాటి ప్లేస్ లో కొత్త ఆటోలు ఇవ్వవలసి ఇవ్వవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని సిఐటియు ఆటోరిక్షా డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కృష్ణమూర్తి పేర్కొన్నారు.

# భయాందోళనలో కళారంగ్ కాలనీ వాసులు

**సికింద్రాబాద్** సమిర్ ను బోయిగూడలో ని కళారంగ్ కాలనీలో విజయనగరం పోలీసులు.16 వ తేదీన అరెస్ట్ చేసారు. సమిర్ అక్కడ తల్లి సబెరా, చెల్లి అలియా తో కలసి ఉంటున్నాడు. సమిర్ ఇంటిపక్క ఉన్న బస్తివాసులు భయాందోళనలో వున్నారు. ఎప్పుడూ తమతో గొడవలు పడేవారు అంటూ బస్తివాసులు తెలిపారు. వెంటనే వారిని ఇక్కడి నుంచి ఖాళీ చేయించాలంటే బస్తివాసుల డిమాండ్. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో బాంబు పెట్టేందుకు చూశారంటూ పోలీసులు తెలిపారని బస్తివాసులు చెప్పారు.ఎప్పుడు ఓల్డ్ సిటీకి చెందిన పలు బ్యాచులతో రూమ్లో సమావేశం అయ్యవారు అని అన్నారు.

# స్కానింగ్ సెంటర్లపై విస్తృత తనిఖీలు చేపట్టాలి

**ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారి సి.యశ్వంత్ కుమార్ రెడ్డి**



పార్వతీపురం (ప్రశ్న న్యూస్) స్కానింగ్ కేంద్రాలపై విస్తృతంగా తనిఖీలు చేపట్టాలని ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారి సి.యశ్వంత్ కుమార్ రెడ్డి వైద్యాధికారులను ఆదేశించారు. గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన పిదప వివరాలను వెల్లడించడం చట్టరీత్యా నేరమని అన్నారు. అటువంటి స్కానింగ్ సెంటర్లపై, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా సెంటర్ల లైసెన్సులను రద్దుచేయడం జరుగుతుందని హెచ్చరించారు. గర్భస్థ శిశువు స్థితిగతులు, సమస్యలు తెలుసుకునేందుకే స్కానింగులు చేయాలే తప్పా, వీటిని ఆసరాగా తీసుకుని గర్భస్థ శిశు వివరాలు వెల్లడించడం నేరమని పేర్కొన్నారు. గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పి.సి.పి.ఎన్.డి.టి చట్టం అమలుపై డివిజనల్ స్థాయి సలహా మండలి సమావేశం పీఓ, ఐటీడిఏ అధ్యక్షతన ఆయన ఛాంబరులో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకొండ డివిజన్ పరిధిలో 11 స్కానింగ్ సెంటర్లు ఉన్నాయని, వాటిని ప్రతి మూడు నెలలకోసారి తనిఖీలు చేయాలని అన్నారు. అలాగే రికార్డులను పక్కాగా నిర్వహించాలని, సీసీ కెమెరాలు కచ్చితంగా వుండాలని తెలిపారు. ఫీజుల వివరాలు అందరికీ కనిపించేలా బోర్డులను ప్రదర్శించాలని ఆదేశించారు. సమాజంలో ఆడ, మగ శిశువులిద్దరూ సమానమేనని, ఆడ శిశువుల పట్ల వివక్ష ఉండరాదని వివరించారు. గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరమనే విషయాన్ని కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని, ఆడ శిశువుల పట్ల వివక్ష లేకుండా సమాజంలో చైతన్యం తీసుకురావాలని అన్నారు. ముఖ్యంగా జూనియర్ కళాశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో అవగాహన కల్పించడం ద్వారా మంచి ఫలితాలు ఉండవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డా. కె.విజయ పార్వతి, సీతంపేట ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. బి.శ్రీనివాసరావు, పాలకొండ ఏరియా ఆసుపత్రి ఆర్ఎంఓ డా. కె.చిరంజీవి, గైనికాలజిస్ట్ డా. ఆర్.భారతి, చిన్నపిల్లల వైద్యులు డా. రవీంద్ర కుమార్, లీగల్ అడ్వైజర్ వై.లక్ష్మ్యా నాయుడు, సామాజిక కార్యకర్త పి.బాలరాజు, డెమోలు వై.యోగీశ్వర రెడ్డి, వి.సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పోచమ్మతల్లి ఆలయ పునర్నిర్మాణానికి

# తూడి లచ్చన్న రూ.10 వేలు విరాళం



బోయినిపల్లి, (ప్రశ్న న్యూస్): చొప్పదండి నియోజకవర్గం,బోయినిపల్లి మండలంలోని తడగొండ గ్రామంలో శ్రీ పోచమ్మతల్లి ఆలయ పునర్నిర్మాణానికి టీఎల్ యువసేన అధ్యక్షుడు, ప్రముఖ సామాజిక వేత్త తూడి లచ్చన్న రూ.10,000 విరాళాన్ని సోమవారం ఆలయ కమిటీకి అందజేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు లచ్చన్నకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఆయన కుటుంబానికి అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలంటూ వారు ఆకాంక్షించారు. లచ్చన్న సామాజిక సేవా పనులు యువతకు ప్రేరణగా నిలుస్తాయని గ్రామ పెద్దలు ప్రశంసించారు.

# ఒకే దేశం ఒకే ఎన్నిక అసాధ్యం

**భువనగిరి** సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు మీడియా సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం నియంతృత్వ వైఖరి అవలంబిస్తుంది. ఒకే దేశం ఒకే ఎన్నిక అసాధ్యం.... రాజుల పరిపాలన దిశగా బీజేపీ అడుగులేస్తోంది.

పహాల్గం ఉగ్రదాడి విషయం లో బీజేపీ విధానం తానే పాలక వర్గం తానే ప్రతిపక్షం తీరును గా వ్యవహారిస్తుంది. ఉమ్మడి రాష్ట్ర ప్రజల ఆరోగ్య ప్రయోజనాలు కాపాడే ఎయిమ్స్ ను స్థానిక కేంద్ర మంత్రులు పట్టించుకోవడం లేదని అన్నారు.

# చెన్నూరు ఎమ్మెల్యే సమక్షంలో

# కాంగ్రెస్ నేతలపై దాడి

**మంచిర్యాల** చెన్నూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ సంస్థాగత ఎన్నికల సమావేశంలో ఉద్రిక్తత నెలకొంది. ఎమ్మెల్యే వివేక్ సమక్షంలో ప్రజా సమస్యల పై మాట్లాడిన నాయకుడు పోగుల సతీష్ పై టీపీసీసీ మెంబర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేయి చేసుకోవడం తో గందరగోళం ఏర్పడింది. ప్రజా సమస్యలు అడిగిన వారిపై చేయి చేసుకోవడం ఏంటని స్థానిక కాంగ్రెస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. .



# ఇప్పుడిక భాగ్యశ్రీదే హవా!

భాగ్యశ్రీ బోర్సే .. ఇప్పుడు ఈ పేరు కుర్రకారు నోళ్లల్లో నానుతోంది. ఆకర్షణీయమైన ఆమె రూపం అటు హంసలతోను .. ఇటు నెమళ్లతోను పోటీపడుతూ ఉంటుంది. చందమామలాంటి ఈ అమ్మాయికి విశాలమైన కళ్లే ప్రధానమైన ఆకర్షణ అని చెప్పాలి. పూజ హెగ్డే .. రష్మిక .. కీర్తి సురేష్ టాలీవుడ్ కి గ్లామర్ డోస్ ఇస్తున్న సమయంలో, కృతి శెట్టి – శ్రీలీల చాలా వేగంగా తెలుగు తెరను ఆక్రమించారు. తొలి సినిమాలతోనే భారీ హిట్లను తమ ఖాతాలో వేసుకున్నారు. అయితే ఈ రెండు వరుసలలోని హీరోయిన్స్ లో కొంతమందికి వరుస ఫ్లాప్ లు పడటం .. మరికొందరికి గ్యాప్ రావడం జరిగింది. ఈ నేపథ్యంలోనే భాగ్యశ్రీ బోర్సే 'మిస్టర్ బచ్చన్' సినిమాతో ఇక్కడి యూత్ కళ్లలో పడింది. వెండితెరకి కొత్త పండుగ తెచ్చినట్టుగా భాగ్యశ్రీ కనిపించడంతో, కుర్రాళ్లంతా మనసులు పారేసుకున్నారు. యూత్ లో ఆమెకి గల క్రేజ్, ఇప్పుడు వరుస అవకాశాలు తెచ్చిపడేస్తోంది. దాంతో రాబోయే రోజుల్లో ఈ సుందరి వరుస సినిమాలలో సందడి చేసే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. విజయ్ దేవరకొండ జోడిగా భాగ్యశ్రీ చేసిన 'కింగ్ డమ్', జులైలో థియేటర్లకు రానుంది. సితార బ్యానర్ పై గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాపై ఆమె చాలానే ఆశలు పెట్టుకుంది. రామ్ జోడీగా కూడా ఆమె ఒక సినిమా చేయనుంది. మహేశ్ బాబు పి. దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాపై ఆమె మరింత గ్లామరస్ గా మెరవనున్నట్టు తెలుస్తోంది. ఇక దుల్కర్ సరసన 'కాంత' చేస్తున్నట్టుగా చెబుతున్నారు. ఇలా వరుస ప్రాజెక్టులతో ప్రస్తుతం భాగ్యశ్రీ బిజీ. ఈ సినిమాలు హిట్ కొడితే ఇక ఈ బ్యూటీని పట్టుకోవడం కష్టమే.

# నటుడు భరత్‌కు మాతృవియోగం



టాలీవుడ్ నటుడు, చైల్డ్ ఆర్టిస్ట్ మాస్టర్ భరత్ ఇంట విషాదం నెలకొంది. ఆయన తల్లి కమలహాసిని ఆదివారం రాత్రి చెన్నైలో గుండెపోటుతో మరణించారు. ఆమె అకాల మరణంతో భరత్ తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాడు. ఈ విషయాన్ని కుటుంబ సభ్యులు సోషల్ మీడియా వేదికగా తెలిపారు. ఈ నేపథ్యంలో సినీ ప్రముఖులు, సన్నిహితులు ఆయనకు ఫోన్ చేసి ధైర్యం చెబుతున్నారు. బాల నటుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న భరత్.. ప్రస్తుతం పలు చిత్రాల్లో కీలక పాత్రల్లో నటిస్తూ మెప్పిస్తున్నారు. తెలుగులో అంజి సినిమాతో కెరీర్ ప్రారంభించాడు. రెడీ, ఢీ, దూకుడు, హ్యాపీ, దేనికైనా రెడీ ఇలా తెలుగు, తమిళ భాషల్లో వందకుపైగా సినిమాల్లో నడించాడు. రెడీ, బిందాస్ సినిమాల్లో నటనకుగాను నంది అవార్డులు అందుకున్నాడు.

## బాలీవుడ్ నటి శిల్పా శిరోద్కర్‌కు

# కరోనా పాజిటివ్

### ఇన్‌స్టాగ్రామ్ వేదికగా వెల్లడించిన నమత్ర సోదరి..!



ప్రపంచవ్యాప్తంగా మళ్లీ కరోనా మహమ్మారి విజృంభిస్తున్నది. ఆసియావ్యాప్తంగా కేసులు నమోదవుతున్నాయి. హాంకాంగ్, సింగపూర్, చైనా, థాయిలాండ్‌లో కేసులు విపరీతంగా పెరుగుతున్నాయి. తాజాగా బాలీవుడ్ నటి శిల్పా శిరోద్కర్ సైతం కొవిడ్ పాజిటివ్‌గా తేలారు. ఈ విషయాన్ని ఆమె సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. తనకు కొవిడ్ పాజిటివ్ వచ్చిందని.. అందరూ జాగ్రత్తగా ఉండాలని.. ప్రతి ఒక్కరూ మాస్క్ ధరించాలంటూ ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో సూచించారు. టాలీవుడ్ నటుడు మహేశ్ బాబు భార్య నమత్రా శిరోద్కార్ సోదరియే శిల్పా శిరోద్కర్. కొవిడ్ పాజిటివ్‌గా తేలిందని శిల్పా శిరోద్కర్ వెల్లడించిన నేపథ్యంలో బాలీవుడ్‌ను షాక్‌కు గురి చేస్తుంది. పలువురు అభిమానులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఇదిలా ఉండగా.. శిల్పా శిరోద్కర్ పలు బాలీవుడ్ సినిమాల్లో నటించారు.టీవీ సీరియల్స్‌లోనూ నటిస్తున్నారు. ఇటీవల రియాలిటీ షో బిగ్ బాస్ 18లో పాల్గొంది. గ్రాండ్‌ఫినాలే వీక్‌లో ఎనిమిలేట్ అయ్యింది. ఫైనలిస్ట్ అయ్యే అవకాశం త్రుటిలో చేజారింది. బిగ్‌బాస్‌తో శిల్పా లపు ప్రాజెక్టులు, ఎండార్స్‌మెంట్లతో ఫుల్ బిజీ అయ్యారు. ఇదిలా ఉండగా.. గత కొద్దికాలంగా కొవిడ్ మహమ్మారితో జనమంతా ఊపిరిపీల్చుకుంటుండగా.. ప్రస్తుతం మళ్లీ విజృంభిస్తున్నది.

ఇంతకు ముందు ఆస్ట్రేలియాకు చెందిన బ్యాటర్ ట్రావిస్ హెడ్ సైతం కొవిడ్ బారినపడ్డ విషయం తెలిసిందే. వరుసగా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో జనమంతా ఆందోళనకు గురవుతున్నారు. అయితే, కొవిడ్‌తో పెద్దగా ఇబ్బంది లేదని.. సాధారణంగా ఫ్లూ మాదిరిగానే సోకుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. టీకా ప్రభావం తగ్గిన నేపథ్యంలో కొత్త కేసులు నమోదవుతున్నాయి.. తప్పనిసరిగా బూస్టర్ డోస్ తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

## 'జాలీ ఓ జింఖానా' (ఆహా) మూవీ రివ్యూ!



తమిళంలో బ్లాక్ కామెడీ జోనర్లో రూపొందిన సినిమానే 'జాలీ ఓ జింఖానా'. రాజేంద్ర రాజన్ – పునీత రాజన్ నిర్మించిన ఈ సినిమాకి, శక్తి చిదంబరం దర్శకత్వం వహించాడు. క్రితం ఏడాది నవంబర్ 22వ తేదీన ఈ సినిమాను థియేటర్లలో విడుదల చేశారు. ప్రభుదేవా – మడోన్నా సెబాస్టియన్ ప్రధానమైన పాత్రలను పోషించిన ఈ సినిమా, ఈ నెల 15వ తేదీ నుంచి 'ఆహా'లో స్ట్రీమింగ్ అవుతోంది.

**కథ:** తంగసామి (వైజీ మహేంద్రన్) కొత్తగా ఓ హొటల్ పెడతాడు. కూతురు చెల్లమ్మ (అభిరామి) .. మనవరాళ్లు భవాని (మడోనా సెబాస్టియన్) శివాని – యాళిని ప్రోత్సహించడంతోనే అతను ఆ నిర్ణయం తీసుకుంటాడు. అయితే ఒక రాజకీయ పార్టీకి సంబంధించిన వాళ్లంతా ఆ హొటల్లో తినేసి రెండు లక్షలకు పైగా బిల్ చేస్తారు. వాళ్లంతా లోకల్ ఎమ్మెల్యే రాజు (మధుసూదన్) మనుషులు. బిల్ విషయంలో అతనితో తంగసామి గొడవపడతాడు. ఫలితంగా వాళ్లతో తన్నులు తినేసి హాస్పిటల్ పాలవుతాడు. అతన్ని బ్రతికించుకోవడానికి 25 లక్షలు అవసరవుతాయి.ఆ డబ్బు కోసం భవాని ప్రయత్నాలు చేస్తూ ఉంటుంది. అదే సమయంలో ఆమె ఎకౌంటులో 25 లక్షలు పడతాయి. తాను అప్పు అడిగిన రాకెట్ రవి ఆ డబ్బు ట్రాన్స్ ఫర్ చేసి ఉంటాడని భావిస్తుంది. వెంటనే ఆ మొత్తాన్ని హాస్పిటల్ కి కట్టేసి తాతయ్యను కాపాడుకుంటుంది. అప్పుడు ఆమెను బొట్టు భవాని (సాయి దీనా) అనే లోకల్ రౌడీ వచ్చి కలుస్తాడు. ఎమ్మెల్యే రాజు మనుషులు తనకి పంపించవల్సిన డబ్బును పొరపాటున ఆమెకు పంపించినట్టుగా చెబుతాడు. వెంటనే ఆ మొత్తం తన అకౌంటుకు బదిలీ చేయమని బెదిరిస్తాడు. భవాని ఈ విషయాన్ని తన కుటుంబసభ్యులతో చెబుతుంది. 25 లక్షలు ఇవ్వకపోతే బొట్టు భవాని తమని బ్రతకనివ్వడని ఆందోళన వ్యక్తం చేస్తుంది. ఈ విషయంలో తమని కాపాడేది లాయర్ పూంగు (ప్రభుదేవా) మాత్రమేనని భావిస్తారు. సిటీలోని ఒక హొటల్లో బస చేసిన ఆయనను కలుసుకోవడానికి అంతా కలిసి వెళతారు. అక్కడ అతని డెడ్ బాడీ చూసి షాక్ అవుతారు. ఆ సమయంలోనే అతనికి సంబంధించిన 10 కోట్ల విషయం వాళ్లకి తెలుస్తుంది. పూంగును హత్య చేసినదెవరు? ఆ నేరం తమపై పడకుండా వాళ్లు ఏం ప్లాన్ చేస్తారు? ఎమ్మెల్యే మనుషుల నుంచి తప్పించుకోగలుతారా? అనేది కథ.

**విశ్లేషణ:** ' పెనంలో నుంచి పొయ్యిలో పడటం' అనే సామెతను మరోసారి మనకి గుర్తుకు తెచ్చే కథ ఇది. ఒక రౌడీ వేధిస్తున్నాడని చెప్పి లాయర్ ను కలవడానికి వెళ్లిన తల్లీ కూతుళ్లు, ఆ లాయర్ హత్య చేయబడటం చూసి షాక్ అవుతారు. ఆయన శవంతో వాళ్లు పడే పాట్లే ఈ కథ. ఇది బ్లాక్ కామెడీ అని బలంగా చెప్పిమరీ వదిలారు. మరి ఆ స్థాయికి తగినట్టుగా ఈ సినిమా ఉందా అంటే .. లేదనే చెప్పవలసి ఉంటుంది. 'జాలీ ఓ జింఖానా' .. ఈ టైటిల్ లోనే కామెడీ అంతా ఉందని అనుకున్నారేమో .. దానినే సెట్ చేశారు. ఒక లాయర్ బ్రతికే ఉన్నాడని నమ్మించడం కోసం, అతని శవంతో విన్యాసాలు చేయిస్తూ ఒక ఫ్యామిలీ పడే తంటాల చుట్టూ ఈ కథ తిరుగుతుంది. తెరపై పాత్రలు పరిగెడుతూనే ఉంటాయి. వాళ్లతో పాటు కామెడీ పరిగెత్తిందా? అంటే, అసలు కామెడీ అంటూ ఉంటేనే గదా పరుగులు పెట్టడానికి? అనే సమాధానం రావడం ఖాయమేనని చెప్పాలి.

పాత్రలన్నీ ఛేజింగ్ మోడ్ లోనే ఉంటాయి. ఆ పాత్రల మధ్య ఒక రకమైన గందరగోళాన్ని సృష్టించి, ఆ కన్ఫ్యూజన్ లో నుంచి కామెడీని పిండటానికి ట్రై చేశారా? అనే అనిపిస్తుంది. ఇది బ్లాక్ కామెడీ అనే విషయాన్ని బలంగా గుర్తుపెట్టేసుకుని, ప్రతి సన్నివేశంతో .. ప్రతి డైలాగ్ తో నవ్వించడానికి ప్రయత్నించడమే మైనస్ అయింది. లేకపోతే కొంతవరకూ వర్కౌట్ అయ్యేదేమో.

**పనితీరు:** ఈ కథలో కొత్తదనం లేదు .. కథనం కూడా సాదాసీదాగా సాగిపోతుంది. కామెడీ సన్నివేశాలు చాలా సిల్లీగా అనిపిస్తాయి. పాత్రలన్నీ కూడా కథ లేకుండా .. కామెడీ లేకుండా పరిగెత్తుతుండటం ప్రేక్షకులకు బాధ కలిగించే విషయం.అశ్విన్ వినాయగమూర్తి నేపథ్య సంగీతం .. గణేశ్ చంద్ర ఫొటోగ్రఫీ .. రామర్ ఎడిటింగ్ ఓ మాదిరిగా అనిపిస్తాయి. ఎవరి పనితీరును గురించి చెప్పుకోవడానికి పెద్దగా ఏమీలేని ఒక పరిస్థితి. డాన్సులతో .. కామెడీతో తెరపై చాలా యాక్టివ్ గా కనిపిస్తాడని అనుకున్న ప్రభుదేవ పాత్రను, మొదటి నుంచి చివరివరకూ ఒక శవంలా చూపించడమే మైనస్ అయిందని అనుకోవాలి.

**ముగింపు:** తెరపై శవాన్ని భరిస్తూ మిగతా పాత్రలు ఎంతగా ఇబ్బంది పడతాయో, నవ్వురాని కంటెంట్ తో ప్రేక్షకులు కూడా అంతే ఇబ్బంది పడతారని చెప్పాలి. కామెడీ కంటెంట్ లో ప్రతి సన్నివేశంలో కామెడీ ఉండనవసరం లేదు. ప్రతి పాత్ర కామెడీ చేయవలసిన పనిలేదని గతంలో వచ్చిన చాలా సినిమాలు చెప్పకనే చెప్పాయని మరిచిపోకూడదు.

## ఫైబ్రోమయాల్జియా వ్యాధితో

# బాధపడుతున్నా...

### – శరీరం ఉబ్బుతోంది: పూనమ్ కౌర్



ఒకప్పుడు తెలుగు సినిమాల్లో కొన్ని వైవిధ్యమైన పాత్రలతో గుర్తింపు తెచ్చుకున్న నటి పూనమ్ కౌర్, సినిమాల కంటే ఎక్కువగా వివాదాస్పద వ్యాఖ్యలతో వార్తల్లో నిలుస్తుంటారు. పవన్ కల్యాణ్, దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్‌లను ఉద్దేశించి గతంలో పరోక్షంగా ఆమె సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులు చర్చనీయాంశంగా మారాయి. తాజాగా పూనమ్ కౌర్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని కలవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. హైదరాబాద్‌లో జరిగిన తెలుగు వన్ డిజిటల్ మీడియా సంస్థ వజ్రోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా ఏపీ సీఎం చంద్రబాబు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి పలువురు సినీ ప్రముఖులతో పాటు నటి పూనమ్ కౌర్ కూడా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ఒక ప్రత్యేకమైన కానుకను అందజేశారు. అమరావతి అభివృద్ధిని ప్రతిబింబించేలా, కలల రాజధానిగా అమరావతి రూపుదిద్దుకుంటున్న తీరును వివరిస్తూ రూపొందించిన ఒక కళాకృతిని ఆమె చంద్రబాబుకు బహూకరించారు. కళ, కథనం, భావోద్వేగాల సమ్మేళనంగా ఉన్న ఆ ఆర్ట్ వర్క్‌ను సీఎం చంద్రబాబు ఆసక్తిగా తిలకించారు. అయితే, చాలా రోజుల తర్వాత ఈ కార్యక్రమంలో కనిపించిన పూనమ్ కౌర్, కాస్త బొద్దుగా, ఏదో అనారోగ్య సమస్యతో బాధపడుతున్నట్లు కనిపించారు. దీంతో ఆమె ఆరోగ్యంపై సోషల్ మీడియాలో రకరకాల చర్చలు మొదలయ్యాయి.

ఈ వార్తల నేపథ్యంలో పూనమ్ కౌర్ తన ఆరోగ్యం గురించి స్పష్టత ఇచ్చారు. ప్రస్తుతం తన ఆరోగ్యం అంత బాగా లేదని, ఫుడ్ ఎలర్జీతో బాధపడుతున్నానని ఆమె తెలిపారు. అంతేకాకుండా, ఫైబ్రోమయాల్జియా అనే వ్యాధితో తాను ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని పూనమ్ పేర్కొన్నారు. ఈ ఆరోగ్య సమస్యల కారణంగానే తన శరీరం ఉబ్బినట్లు కనిపిస్తోందని ఆమె వివరించారు. పూనమ్ వ్యాఖ్యల నేపథ్యంలో, ముందుగా ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని పలువురు నెటిజన్లు ఆమెకు సూచిస్తున్నారు.

# కాకర్లపల్లి లోని స్మశాన వాటిక పక్కన గల ప్రభుత్వ భూమి కబ్జా..

**చర్యలు తీసుకోవాలని మంథని ఆర్డిఓ మరియు తహసిల్దార్లకు వినతిపత్రం ఇచ్చిన గ్రామస్తులు.**



మంథని ( ప్రశ్న న్యూస్) మంథని మండలంలోని కాకర్లపల్లి గ్రామంలో స్మశాన వాటిక ప్రక్కన మంథని శివారులోని సర్వేనెంబర్ 600 లొ సీలింగ్ భూమి కలదు. ఇట్టి భూమిపై కన్నేసిన కొందరు వ్యక్తులు కబ్జా చేస్తున్నారు. ఇట్టి విషయంపై కాకర్లపల్లి గ్రామస్తులు మంథని ఆర్డీవో మరియు తహసిల్దార్లకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ.... మంథని నియోజకవర్గంలో ప్రభుత్వ భూములను కబ్జాదారులు ఎక్కడ ప్రభుత్వ భూమి కనబడిన కబ్జాకు పాల్పడుతున్నారని ఈ మధ్యకాలంలో కబ్జాల పరంపర పెరిగిపోతుందని రెడ్డి చెరువు ప్రభుత్వ భూమి కబ్జా వ్యవహారం విచారణ కొనసాగుతున్న క్రమంలోనే కాకర్లపల్లి గ్రామంలోని స్మశాన వాటికి పక్కన ఉన్న ప్రభుత్వ సీలింగ్ భూమిని కొందరు వ్యక్తులు దొడ్డి దారిన అక్రమంగా ఆక్రమించుకొని కబ్జా చేస్తున్నారని ఇట్టి కబ్జాదారులపై ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకొని ప్రభుత్వ సీలింగ్ భూమిని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాకర్లపల్లి గ్రామస్తులు బూడిద రవీందర్, బోసేల్లి శంకర్, అల్లం కుమారస్వామి గ్రామస్తులున్నారు.

# రూరల్ ఎమ్మెల్యే చొరవతో తండాలో 60 లక్షలతో సిమెంట్ రోడ్ల నిర్మాణం

ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ధర్పల్లి మే 19 ధర్పల్లి మండలంలోని మొండి చింతల తండా లో నూతనంగా నిర్మించిన జగదంబా మాతా ఆలయ ప్రారంభోత్సవంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి పాల్గొన్నారు. తండా పెద్ద మనుషులు,గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు,మహిళలు ఎమ్మెల్యే భూపతి రెడ్డి ని ఘనంగా సన్మానించారు. తండా కు చెందిన పలువురు మాట్లాడుతూ గుడి నిర్మాణం కోసం గత మూడు, నాలుగు సంవత్సరాలుగా ఫారెస్ట్ అధికారులతో చాలా ఇబ్బందులు పడ్డామని కానీ ఎమ్మెల్యే భూపతి రెడ్డి సహకారంతో గుడి నిర్మాణం పూర్తి చేసుకున్నామని అన్నారు. ఎమ్మెల్యే చొరవతో తండాలో 60 లక్షలతో సిమెంట్ రోడ్ల నిర్మాణం జరిగిందని, ఇంకొన్ని అభివృద్ధి పనులు కూడా జరిగాయని, నూతనంగా నిర్మించిన ఆలయం లో కాంపౌండ్ వాల్, కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ఎమ్మెల్యే ను కోరుతున్నామని అన్నారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి దయతో అందరూ బాగుండాలని, తాను





ఎమ్మెల్యేగా గెలిచాక మూడు సార్లు తండాకు రావడం జరిగిందని, గుడి నిర్మాణం కోసం ఫారెస్ట్ అధికారులతో మాట్లాడి గుడి నిర్మాణం జరిగేలా చూశానని, తండా వాసుల కోరిక మేరకు గుడి చుట్టూ ప్రహరీ గోడ కు, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సైతం నిధులు కేటాయిస్తానని అన్నారు.

తండాలో ఇప్పటికే 25 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని ఇంకా ఎవరైనా మిగిలి ఉంటే వారికి కుడా ఇండ్లు మంజూరు చేస్తామని, తండాలో ఇళ్ళు లేని వారు ఎవరు ఉండా వద్దని అన్నారు. కాంగ్రెస్ గిరిజనుల పార్టీ అని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, పదేళ్ల భా.రా.స పాలనతో ఒరిగిందేమీ లేదని, రాష్ట్రాన్ని అప్పులు పాలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ,ఐసీడీఎస్ చైర్మన్ తార చంద్ నాయక్, మునిపల్లి సాయిరెడ్డి, మండల అధ్యక్షులు ఆర్మూర్ చిన్న బాల్ రాజ్, బంజారా సేవా సంఘం నాయకులు చంద్రు నాయక్, చెలిమెల శ్రీనివాస్, ఏలాల గంగారెడ్డి, తిరుపతి, తండా పెద్ద మనుషులు తదితరులు పాల్గొన్నారు.

# మంథని ఫీల్డ్ చైర్మన్ గా నల్లబూగ ఆదాము



మంథని( ప్రశ్న న్యూస్) ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా మంథని ఫీల్డ్ చైర్మన్ గా కాళేశ్వరం పాస్టర్ నల్లబూగ ఆదాము ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి వాసాల జీవరత్నం ప్రకటించారు. సోమవారం మంథని మండల కేంద్రంలోని సీయోను చర్చిలో జరిగిన ఫీల్డ్ సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ఎం కే జోసెఫ్, ప్రధాన కార్యదర్శిగా అంకరి కుమార్, సహాయ కార్యదర్శిగా బొల్లి సుదర్శన్, కోశాధికారిగా పాస్టర్ మంథని మార్క్, కార్యవర్గ సభ్యులుగా బూడిద పౌల్, మంథని జకర్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఫీల్డ్ సెక్రెటరీ అంకరి కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత ఇండియా మిషన్ నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా ఐఎంఐ మెయిన్ కమిటీ ఎన్నికలకు సిద్ధం కావాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో సీయోను చర్చి పాస్టర్ దూడ మహేష్, పాస్టర్లు చేకుర్తి చందు, పాగె హనోక్, కలువల సామెల్, అజ్మీరా దయరాజు, బొడ్డు సామెల్, ప్రభుదాస్, గద్దల రాజేష్, వంగరి కోటేష్, కిరణ్ కుమార్ లతోపాటు సంఘ పెద్దలు విశ్వాసులు పాల్గొన్నారు.

# పూడూరు గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ, మైసమ్మ తల్లిని దర్శించుకున్న కాంగ్రెస్ నేతలు



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని పూడూరు గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ, మైసమ్మ తల్లి జాతర మహోత్సవంలో భాగంగా మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ డిసిసి అధ్యక్షులు హరి వర్ధన్ రెడ్డి. ఇతర కాంగ్రెస్ నేతలు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ వ్యవసాయ, మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సిములు యాదవ్, ఎ బ్లాక్ మాజీ అధ్యక్షుడు పోచియ్య, మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేగు రాజు, మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి, గుండ్ల పోచంపల్లి మున్సిపల్ అధ్యక్షుడు సాయిపేట శ్రీనివాసులు, మున్సిపల్ మాజీ అధ్యక్షుడు మేడ్చల్‌రెడ్డి, కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు జైపాల్‌రెడ్డి, మునీరాబాద్ గ్రామ అధ్యక్షులు బల్‌రాంరెడ్డి, సుతారిగూడ వెంకటేష్, మాజీ వార్డు సభ్యుడు కృష్ణయాదవ్, ప్రభు ముధిరాజ్, సుదర్శన్‌రెడ్డి, ప్రకాష్‌రెడ్డి, రంజిత్ ముదిరాజ్, శశిధర్‌రెడ్డి, సాయి, బ్రహ్మవర్ధన్‌రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వయస్సుకు సంబంధం లేకుండా క్రీడాల్లో పల్గొనండి ఆరోగ్యాంగా ఉండండి

**ఆరు సంవత్సరాల బాలుడి నుంచి తొంబై ఏళ్ల వృద్ధులు సైతం ఎదో ఒక క్రీడ ఆడటం వలన వారు మానసికంగా దృఢంగా ఉంటారు : అఖిల భారతీయ సంఘటన మంత్రి మానేనియా ప్రసాద్ మహాంకార**

**తెలంగాణ ప్రాంత క్రీడాభారతి నూతన ప్రాంత కమిటీ**



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) ఆరు సంవత్సరాల బాలుడి నుంచి తొంబై ఏళ్ల వయసున్న వృద్ధులు సైతం ఎదో ఒక క్రీడ ఆడటం వలన వారు మానసికంగా దృఢంగా ఉంటారని అఖిల భారతీయ సంఘటన మంత్రి మానేనియా ప్రసాద్ మహాంకార అన్నారు. ఈ సందర్భంగా అర్హులైన క్రీడాకారులకు క్రీడా కేంద్రం తరపున మంచి శిక్షణ ఇచ్చి నేషనల్, ఇంటర్నేషనల్ స్థాయిలో ఆడించటంతో పాటు చాలా క్రీడల్లో అనేక మంది క్రీడాకారులు డూఫింగ్ అని లంచాలు తీసుకుని పట్టుబడుతున్నారని అన్నారు. లంచం తీసుకోకుండా అర్హులైన వారిని సైతం క్రీడల్లో ఆడించడానికి ఆర్థిక స్తోమత లేక వెనుకబడిపోతున్నారని తెలిపారు. ఆర్థిక స్తోమత లేక అర్హులైన వారికి క్రీడాభారతి తరపున ప్రోత్సాహం అందించి ఆర్థిక సహాయాన్ని చేస్తూ ముందుకు తీసుకెళ్తున్నామని ఆయన పేర్కొన్నారు. దీంతో పాటు దివ్యాంగులకు సైతం ఏదో ఒక ఆటలలో ప్రావీణ్యం పొందేటట్టు చేయటం వల్ల దేశంలో ఉన్నటువంటి క్రీడలలో రాణించగలుగుతున్నారని అన్నారు. క్రీడలలో అనేక రకాలైన అసోసియేషన్స్ ఉంటాయని వాటినన్నింటిని ఒక్క తాటిపైన తీసుకొచ్చి దేశం యొక్క ఔన్నత్యాన్ని, దేశ గౌరవాన్ని ప్రపంచ దేశాల్లో చూపించడమే క్రీడా భారతీయ యొక్క ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాంత కార్యవర్గ సభ్యులు ఎర్ర నర్సింగ్, ప్రాంత ప్రచారక్ సభ్యుడు శ్రీధర్ లు పాల్గొని తెలంగాణ ప్రాంత క్రీడాభారతి కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సతీష్ గౌడ్, ఉపాధ్యక్షుడు దుర్గాప్రసాద్, కార్యదర్శులు బట్టికాడి హనుమంత్ రావు, కార్యదర్శి బాబులాల్ జైన్, బీటీ కన్నయ్య, సభ్యులు వర్మ, కృష్ణారెడ్డి, శ్వేతాజీ, బందర్, కోశాధికారి నరేంద్ర కృష్ణ లు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి అవకతవకలకు అవకాశం ఇవ్వద్దు

**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా డీసీసీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి**



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని పూడూరు గ్రామంలోని ఆదర్శ రైతు సేవా సహకార సంఘాన్ని సోమవారం మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేసి మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సూచించారు. కొనుగోళ్లలో ఎలాంటి అవక తవకలు లేకుండా చూడాలని,అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి,ఏఈఓ తేజస్విని రెడ్డి,మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ, తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యూ ఐ ప్రధాన కార్యదర్శి మామిండ్ల రాహుల్ యాదవ్, ఉమ్మడి మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సద్ది సుదర్శన్ రెడ్డి, వరద రెడ్డి, రామకృష్ణారెడ్డి, ప్రకాష్ రెడ్డి,రాజు గౌడ్ మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్, నాయకులు, కార్యకర్తలు, రైతులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంట్లోకి ఆశ్రయమిస్తే ఆభరణాలకోసం ప్రాణం తీశాడు

**- మహిళ హత్య కేసులో వీడిన మిస్టరీ**

**- మహిళ హత్య వివరాలు వెల్లడించిన డీసీపీ నంద్యాల కోటిరెడ్డి**



మేడ్చల్ ( ప్రశ్న న్యూస్) పరిచయమున్న మహిళ కుమారుడు పని లేకుండా జులాయిగా తిరుగుతున్నాడని పని చూపిస్తానని చెప్పి తన ఇంట్లో ఆశ్రయం ఇవ్వడమే ఆమె ప్రాణాల పాలిట శాపంగా మారింది. నగల మీద కన్నేసిన ఆ యువకుడు మహిళను దారుణంగా హత్య చేశాడు. ఈ నెల 16న మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని అత్వెల్లిలో జరిగిన ఒంటరి మహిళ హత్య కేసును మేడ్చల్ పోలీసులు ఛేదించారు. సోమవారం మేడ్చల్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ నంద్యాల కోటిరెడ్డి కేసు వివరాలను వెల్లడించారు. వికారాబాద్ కు చెందిన దాసరి లలిత అలియాస్ లక్ష్మి (50) మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని కిష్టాపూర్ వైన్స్ లో స్వీపర్ గా పనిచేస్తూ అత్వెల్లి గ్రామంలో నివాసముంటుంది.

మృతురాలికి దిల్సుఖ్ నగర్ లో నివాసముండే కటికే లావణ్యతో పరిచయం ఉంది. వీరిద్దరూ గతంలో ఒకే చోట పని చేశారు. లావణ్య స్వస్థలం కామారెడ్డి జిల్లా లింగంపేట్ గ్రామం కాగా తన కుమారుడు పని పాట లేకుండా జూలాయిగా తిరగడంతో ఈ నెల 15న మేడ్చల్ లో లక్ష్మి వద్దకు తీసుకువచ్చి పని చూపించాలని కోరింది. ఆ రోజు సాయంత్రం ముగ్గురు కలిసి కల్లు తాగారు. ఆ తర్వాత లావణ్య దిల్సుఖ్ నగర్ వెళ్లిపోగా, లక్ష్మి రాకేష్ ను తీసుకొని ఇంటికి వెళ్లింది. లక్ష్మి ఒంటిపైన ఉన్న నగల మీద కన్నేసిన రాకేష్ ఆమెను కూరగాయల కత్తితో గొంతు కోసి హతమార్చాడు. ఆ తర్వాత ఆధారాలు లేకుండా మృతదేహంపై చీరలు వేసి నిప్పంటించి వెళ్లిపోయాడు. సీసీ కెమెరాల ఆధారంగా నిందితుడిని గుర్తించి అరెస్టు చేసి రిమాండ్ కు పంపారు. నిందితుడు వద్ద రూ.53వేల విలువ చేసే నగలు, స్వాధీనం చేసుకున్నారు. విలేకరుల సమావేశంలో ఏసీపీ శంకర్ రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ అద్దాని సత్యనారాయణ, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ సుధీర్ కృష్ణ, ఎస్సైలు మన్మధరావు, అశోక్, సిబ్బంది పాల్గొన్నారు.

# మేడ్చల్ లో మరో దారుణ హత్య

**అందరూ చూస్తుండగానే దారుణం**

**ఆపేనాదుడే లేకపోయారు**

**ఫొటోలకే పరిమితం**

**కళ్ళముందే భర్తను పోగొట్టుకున్న భార్య**



మేడ్చల్ (ప్రశ్న న్యూస్ )మేడ్చల్ లో మద్యం మత్తు ఒక నిండు ప్రాణాన్ని బలిగొంది. ఓ వ్యక్తి తాగి వచ్చి కుటుంబ సభ్యులతో గొడవ పడుతుండగా సర్ది చెప్పిన సమీప బంధువును మరుసటి రోజు దారుణంగా హతమార్చాడు. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం పట్టణంలోని రైల్వే స్టేషన్ పక్కన సరస్వతీ నగర్ లో గుజరాత్ కు చెందిన సోలంకి మోతిలాల్ (43) అద్దె ఇంట్లో ఉంటూ భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. అదే చోట మరో ఇంట్లో మేనత్త కొడుకు శంకర్ (35) నివాసం ఉంటున్నాడు. శంకర్ ఆదివారం మద్యం తాగి వచ్చి కుటుంబ సభ్యులతో గొడవపడి సమీపంలోని రైల్వే స్టేషన్ ఫ్లాట్ ఫామ్ మీద పడుకున్నాడు. ఇది గమనించిన మోతిలాల్ మరో వ్యక్తితో కలిసి శంకర్ వద్దకు వెళ్లి నచ్చచెప్పి ఇంటికి తీసుకువచ్చాడు. ఈ సందర్భంగా ఇద్దరు మధ్య వాగ్వాదం జరిగింది. మరుసటి రోజు సోమవారం ఉదయం 7 గంటల ప్రాంతంలో మోతిలాల్ పనికి వెళ్లేందుకు సిద్ధమై పనిమీద పక్కనే ఉన్న బంధువుల ఇంటికి వెళ్తుండగా శంకర్ రాత్రి జరిగిన విషయాన్ని మనసులో పెట్టుకొని దుర్భాషలాడడం ప్రారంభించాడు. ఈ విషయాన్ని అతడి తల్లికి చెబుదామని వెళుతుండగా ఆవేశంతో శంకర్ వెనుక నుంచి వచ్చి మోతిలాల్ ను కత్తితో కడుపులో విచక్షణారహితంగా పొడిచాడు. స్థానికులు అరుస్తూ అతనిని అడ్డుకోగా, అక్కడి నుంచి పరారయ్యాడు. తీవ్ర గాయాలైన మోతిలాల్ ను ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడి భార్య మీనా ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# శ్రీ శ్రీ శివ్వంపేట పోచమ్మ మైసమ్మ తల్లిని దర్శించుకున్న ఎంపీ ఈటల రాజేందర్



మేడ్చల్( ప్రశ్న న్యూస్) మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని పూడూరులో శ్రీ శివ్వంపేట పోచమ్మ-మైసమ్మ తల్లి జాతర ఉత్సవాలో భాగంగా మేడ్చల్ మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ మాట్లాడుతూ ఈ ఏడాది మంచి వర్షాలు పడి రైతులందరూ సంతోషంగా ఉండాలని,ప్రజలందరూ చల్లగా ఉండేలా దీవించాలని కోరుకున్నామని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ, స్థానిక నాయకులు ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు, ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు

# రేవంత్ ప్రభుత్వంపై మండిపడుతున్న ప్రజలు

- పథకాల పేరుతో కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- ఆరు గ్యారెంటీ ల పేరుతో గద్దెనెక్కిన ప్రజా పాలన ప్రభుత్వం
- అవినీతి అక్రమాలపై స్పందించడం మరిచిన పాలకులు
- పదవులు అనుభవవించడానికే అన్నట్లు ఉన్నది పాలన, మరి ప్రజల సమస్యలు గాలికేనా

మంథని ( ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలోకాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన అన్ని చెప్పి ప్రజలను అన్ని విధాలుగా నిర్వీర్యం చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.బార్ల బీర్లతో అభివృద్ధిని,సంక్షేమాన్ని నీరు కారుస్తూ అటుకెక్కిస్తున్నారు. వాటిపై 15% పెంచుతూ పేద మధ్య తరగతి ప్రజలను మరోసారి మోసం చేసి ప్రజల నడ్డీ వీరుస్తున్నారని మండి పడుతున్నారు. 6 గ్యారంటీ ల పేరుతో ప్రజలపై శఠగోపం పెట్టి అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వాన్నీ ప్రజలు అన్ని విధాలుగా చీదరించుకుంటున్నారు.ఆరు గ్యారంటీలలో మహిళలకు 2500రూపాయలు అకౌంట్ లో వేస్తామన్న సామెత మర్చిపోయినారా.? అది అట్కెక్కింది చదువుకునే విద్యార్థినిలకు స్కూటీలు అన్నారు, ఆ మాటే మర్చిపోయినారు.ఫ్రీబస్ పేరుతో మహిళలలో కొట్లాటలు పెట్టిస్తూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కవులు రైతులకు 12వేల రూపాయలు అని చెప్పి వారికి కూడా నిరాశే మిగిలించినారని మండి పతుతున్నారు. వృద్ధులకు 4000 పెన్షన్ అని చెప్పి గత ప్రభుత్వం అమలు చేసిన 2 వేల రూపాయలను ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు .మరి నాలుగు వేల పెన్షన్ మాట ఏమైనాట్టని వృద్ధులకు నిరాశ మిగిల్చినారు. ఇందిరమ్మ ఇండ్లు అని చెప్పి పేద ప్రజలకు అందరికి ఇస్తామని నమ్మబలికి అధికారం చేపట్టిన తర్వాత వాటి ఊసే పాలకులు మర్చిపోయినారు. కరెంటు 200 యూనిట్ల వరకు ఫ్రీ అన్నారు అది ఎంతమందికి లబ్ది జరుగుతుందో నాయకులకే తెలియాలి. గ్యాస్ సిలిండర్ల సబ్సిడీ అందరికీ పడుతుందని అన్నారు చాలామంది ప్రజలకు ఆ సబ్సిడీ అందడమే లేదు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మద్యంపై నానాధ రాద్ధాంతం చేసినా కాంగ్రెస్ ప్రభుత్వం నేతలు మద్యంపై మాట్లాడిన ఆనాటి మాటలు,అవి నీటి మూటలే అని ప్రజలక పేర్కొన్నారు. ఇప్పుడున్న పరిస్థితులలో ప్రజలకు ఇచ్చిన హామీలనే మరిచిపోయి పేద ,మధ్య తరగతి ప్రజల నడ్డి విరుస్తూ సంకలు గుద్దుకుంటున్నారు .మరి మార్పు మార్పు అన్న కాంగ్రెస్ ప్రభుత్వం నేతలకు బెల్టు షాపుల దందాలు ఎక్సైజ్ శాఖకు కాంగ్రెస్ నేతలకు మరి కనబడటం లేదా.? పల్లెల్లో బెల్ట్ షాపులను రద్దు చేయక పోగా కొత్తగా మైక్రో బ్రూవరీలకు తెర లేపడమేనా.? ఈ బ్రోవరీలు అంటే గ్రామీణ జిల్లాలు, పట్టణ ప్రాంతాల్లో 30 కిలోమీటర్ల ఒక్కోటి చొప్పున తెలంగాణ రాష్ట్రాన్ని యువతను నిర్వీర్యం చేయడమేనా.? దేనికి సంకేతం అని ప్రజలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రజలు ప్రశ్నిస్తున్నారు, దీనివల్ల ప్రజలకు పెద్ద నష్టమేనని రకరకాలుగా చర్చించుకుంటున్నారు .ఇసుక పై అప్పుడు మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఈ ప్రకృతి సంపద మీదేనని అది మీకే చెందుతుందని మీ ముత్తాతలకు, తాతలకు తప్ప వేరే వారికి దానిపై హక్కు ఉండదన్న శ్రీధర్ బాబు మాటలు ఏమైనాయని అధికారం రాగానే అన్ని మర్చిపోయారా అని ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. ఇవి చెప్పడానికే తప్ప ఆచరించడానికి పనికిరా రావని ప్రజల బాగోగులను కు పట్టించుకోవడమే నాయకులు మానేశారు. యువత మద్యం పాలై అనారోగ్యాలకు గురవుతుంటే వాళ్ల చిరు ప్రాయాలు చిన్నాభిన్నమవుతుంటే కాంగ్రెస్ నేతలు చూస్తూ ఉండిపోతున్నారు తప్ప కనీసం చర్యలు తీసుకోవడం లేదు. ఎక్సైజ్ శాఖను పునపరిశీలించడం అంటే మద్యం ధరలను పెంచి ప్రజల నడ్డి విరుస్తూ పెను భారం పడే విధంగా చేయడమేనా ఇకనుండి అయిన ముఖ్యమంత్రి రేవంత్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజా ప్రభుత్వం అంటే నమ్మి మేము ఓట్లు వేస్తే మా పిల్లల భవిష్యత్తు మా భవిష్యత్తు అంధకారం అంధకారములోకి నెట్టేస్తున్నారని కాంగ్రెస్ నేతలపై ప్రజలు మండిపడుతున్నారు.




పాలనా బాగాలేదు అని పల్లెల్లో ప్రజలు గగ్గోలు పెడుతున్నారు.ఇకనుండి అయిన ఇలాంటి వాటికి స్వస్తి పలికి ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి నాయకులకు కనువిప్పు కావాలని ప్రజలు మేధావులు రాజకీయ విశ్లేషకులు కోరుతున్నారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

# మీ సేవలా.. వసూళ్ల కేంద్రాలా.?

- ప్రజలను నిలువు దోపిడి చేస్తున్న నిర్వాహకులు - ఏ చిన్న సర్టిఫికెట్ కు వెళ్లిన వందల్లోనే వసూళ్లు
- 45 రూపాయాల రిసిప్ట్.. వసూలు చేసేది వందల్లో నే
- మండల కేంద్రంలో అయితే దారుణంగా ఉంది - కనుమరుగుతున్న అధికారులు తనిఖీలు
- మీసేవ కేంద్రాల్లో పేరుకే బోర్డులు.. ఆ నిబంధనలు పాటించని నిర్వాహకులు
- విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న నేపథ్యం దారుణంగా వసూలు చేసేందుకు సిద్ధమవుతున్న నిర్వాహకులు
- జిల్లా ఉన్నతాధికారులు సకాలంలో స్పందించి మీసేవ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలంటున్న ప్రజలు

మీ సేవ
సులభంగా, వేగంగా

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రజలకు డిజిటల్ సేవలు అందించేందుకు ప్రభుత్వం మీసేవ కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఏ చిన్న సర్టిఫికెట్ తీసుకోవాలన్న ఆన్లైన్ ద్వారానే తీసుకోవాలని నిబంధన ప్రభుత్వం పెట్టడంతో ఆ దిశగా ప్రజలు వెళ్తున్నారు. ఇదే అదునుగా భావిస్తున్న మీసేవ కేంద్రాల నిర్వాహకులు అందిన కాడికి ప్రజల నుండి దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారు. మీసేవ కేంద్రాల నిర్వాహకులు అడిగిన కాడికి డబ్బులు ఇస్తేనే పనులు త్వరగా పూర్తి చేస్తారు. లేదంటే రోజుల తరబడి కేంద్రాల చుట్టూ తిప్పించు కుంటున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కులం, ఆదాయం, జనన, మరణ, ఆధార్, పాన్ కార్డు వంటి అనేక ధ్రువీకరణ సర్టిఫికెట్ల కోసం మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తులు చేసుకుంటే నిర్వాహకులు కేవలం 45 రూపాయల రిసిప్ట్ ఇస్తారు. కానీ ప్రజల నుండి 150 నుండి 350 వరకు వసూళ్లు చేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. సర్టిఫికెట్లు ఏవైనా తప్పులు దొర్లితే వాటిని సరి చేసేందుకు గాను 500 నుండి 1000 రూపాయల వరకు వసూలు చేస్తున్నట్లు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక విద్యా సంవత్సరం వచ్చే నెలలో ప్రారంభమవుతున్న నేపథ్యంలో కులం, ఆదాయం ధ్రువీకరణ పత్రాల కోసం మరింత ఎక్కువగా వసూళ్లు చేయాలనే లక్ష్యంతోనే నిర్వాకులు ఉన్నట్లు ప్రజలు పేర్కొంటున్నారు. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి మీసేవ నిర్వాహకులు ఇష్టారాజ్యంగా అందిన కాడికి దోచుకుంటుంటే పట్టించుకునే నాధులే లేకుండా పోయారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ సక్రమంగా లేకపోవడంతోనే మీసేవ నిర్వాహకులు రెచ్చిపోతున్నారని, ప్రజలను నిలువు దోపిడీకి గురి చేస్తున్నారని అంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అనేక జిల్లాలలో ముఖ్యంగా హైదరాబాదులో పరిస్థితి ఇంతకంటే దారుణంగా ఉందని మీసేవ కేంద్రాల నిర్వహకులు దోచుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. పరిస్థితి కొనసాగుతుంది. మీసేవ కేంద్రాల నిర్వాహకులు ఒక సిండికేటుగా ఏర్పడి ప్రజల నుండి మూడింతలు డబ్బులు వసూలు చేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. గ్రామాలలో మండల కేంద్రాల్లో అయితే మరీ దారుణంగా వసూళ్లు చేస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులు సకాలంలో స్పందించి మీసేవ కేంద్రాలలో తనిఖీలు చేసి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. లేనిపక్షంలో ప్రజలను నిలువు దోపిడి చేసే కేంద్రాలుగా మీసేవ కేంద్రాలు మారిపోయాయని హెచ్చరిస్తున్నారు.

# కూకట్ పల్లిలో హైడ్రా కూల్చివేతలు

- థ్యాంక్స్ చెప్పిన ప్లాట్ యజమానులు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైడ్రా మరొకమారు అక్రమార్కుల భరతం పట్టడానికి రంగంలోకి దిగింది. కూకట్పల్లి పరిధిలోని అల్విన్ కాలనీ, హైదర్ నగర్ లోని డైమండ్ ఎస్టేట్ లేఅవుట్లో ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న భూ వివాదానికి చెక్ పెట్టింది. ఈ లేఅవుట్లో 79 మంది అసలు ప్లాట్ల యజమానులకు హైడ్రా న్యాయం చేసింది. కబ్జాదారుల చెరలో ఉన్న ఈ లేఅవుట్ ను హైడ్రా అధికారులు విడిపించి అసలు యజమానులకు అప్పగించారు.హైదర్ నగర్ డివిజన్లోని సర్వేనెంబర్ 145 లో సుమారు 9 ఎకరాల 27 గుంటల విస్తీర్ణంలో డైమండ్ ఎస్టేట్స్ లేఅవుట్ ఏర్పాటు చేశారు. అయితే 2000 సంవత్సరంలో 79 మంది మధ్యతరగతి ప్రజలు ఈ లేఔట్ లో ప్లాట్లను కొనుగోలు చేశారు. ఆ తర్వాత కొంతకాలానికి ఆ స్థలం తమదని శివ దుర్గ ప్రసాద్ అనే ఒక వ్యక్తి మరికొందరితో కలిసి ఆ స్థలాన్ని ఆక్రమించుకున్నారు.
అసలు యజమానులు ప్లాట్ల వద్దకు రాకుండా, న్యాయస్థానం నుండి స్టే తెచ్చుకుని అసలు యజమానులను ఇబ్బంది పెట్టారు. ఇక్కడ 79మంది ప్లాట్ల యజమానులు కోర్టు మెట్లెక్కారు. న్యాయ పోరాటం చేసి సుదీర్ఘ విచారణ తర్వాత గత సంవత్సరం సెప్టెంబర్లో శివ దుర్గ ప్రసాద్ పైన కేసు గెలిచారు.




న్యాయస్థానం ఈ స్థలాలు బాధితులకు చెందుతాయని తీర్పు ఇవ్వడంతో బాధితులు ఊపిరి పీల్చుకున్నారు. కానీ కబ్జాదారులు మాత్రం స్థలాన్ని ఖాళీ చేసిపోలేదు.
దీంతో బాధితులంతా ప్రజావాణి కార్యక్రమంలో హైడ్రాను ఆశ్రయించి తమ గోడు వెళ్లబోసుకున్నారు. వారి ఫిర్యాదును స్వీకరించిన హైడ్రా అధికారులు తక్షణమే స్పందించి నేడు కబ్జాదారులు కట్టిన నిర్మాణాలను కూల్చివేసి, ఆ లే అవుట్ స్థలాన్ని స్వాధీనం చేసుకున్నారు. అసలు యజమానులకు స్థలాన్ని ఇవ్వడంతో 79 మంది మధ్య తరగతి వర్గాలకు చెందిన యజమానుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. వారంతా హైడ్రా పనితీరుకు జయ జయ ద్వానాలు పలికి సుదీర్ఘ పోరాటం తర్వాత తమ స్థలాన్ని దక్కించుకున్నారు. వారంతా అక్రమార్కుల చెర నుండి తమ స్థలాన్ని విడిపించిన హైడ్రాకు ధన్యవాదాలు తెలిపారు.

# దళిత రత్న అవార్డు అందుకున్న కారంగుల నరేష్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) 2025 డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహనీయుల 134 వ జయంతి ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ ఇటుక రాజు మాదిగ ఆధ్వర్యంలో సోమవారం కంటోన్మెంట్ బొలం రాయిలో ఉన్న క్లాసిక్ గార్డెన్ ఫంక్షన్ లో ఘనంగా నిర్వహించారు. సనత్ నగర్ నియోజకవర్గం మాదిగ హక్కుల పార్టీల సంఘాల ఐక్యత జేఏసీ సారథ్యంలో ఎంపిక చేసిన వారికి చైర్మన్ ఇటుక రాజు చేతుల మీదుగా దళిత రత్న అవార్డులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ ఇటుక రాజు మాట్లాడుతూ నిస్వార్ధంగా సమాజానికి తమ బాధ్యతగా దళిత జాతికి సేవలందిస్తున్న వారికి ఈ దళిత రత్న అవార్డు ప్రధానంతో సమాజం పట్ల మెరుగైన సేవలు అందించడంలో ఇంకా బాధ్యత పెరుగుతుందని ఆయన అన్నారు అవార్డు అందుకున్న వారిలో కారంగుల నరేష్ ను ఘనంగా సన్మానించి అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా అవార్డులు అందుకున్న వారు ఉత్సవాల చైర్మన్ ఇటుక రాజుకు, వైస్ చైర్మన్ కనకరాజుకు, కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

# ఏసీ కంప్రెసర్ పేలటం వల్లే గుల్జార్ హౌస్ లో ఫైర్ యాక్సిడెంట్

- ప్రమాదానికి గల కారణం నిర్ధారించిన అధికారులు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ చార్మినార్ సమీపంలోని గుల్జార్ హౌస్లో ఆదివారం తెల్లవారుజామున ఘోర అగ్ని ప్రమాదం చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 8 మంది చిన్నారులతో సహా మొత్తం 17 మంది మృతి చెందారు. ఈ దుర్ఘటన పాతబస్తీలో తీవ్ర విషాదాన్ని నింపింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగానే మంటలు చెలరేగాయని ప్రాథమికంగా అంచనా వేసినా తాజాగా ప్రమాదానికి గల కారణాన్ని అధికారులు తేల్చారు. ఏసీ కంప్రెసర్ పేలి పోవటం వల్లే మంటలు చెలరేగాయని అన్నారు. ఆ తర్వాత మంటలు క్షణాల్లోనే వ్యాపించినట్లు చెప్పారు.చెక్కతో చేసిన మెట్లు, విద్యుత్ మీటర్ బోర్డు, పార్కింగ్లో నిలిపి ఉంచిన వాహనాల సీటు కవర్లు, పెట్రోల్ ట్యాంక్ బ్లాస్ట్ కవటం వంటివి క్షణాల్లోనే జరిగిపోయాయని చెప్పారు. జీం2 ఇంట్లో కింది అంతస్తులో నగల దుకాణం ఉండగా.. రెండో అంతస్తులో ఉన్న ఇంట్లో ప్రహ్లాద్ కుటుంబం నివాసం ఉంటుందని అన్నారు. మొత్తం 10 గదులకు గాను 8 గదుల్లో ఏసీలు ఉన్నట్లు చెప్పారు. ఆ ఇంటికి సరైన వెంటిలేషన్ లేకపోవటంతో ఏసీల వినియోగం పెరిగిందని ఎండాకాలంలో ఏసీలను విపరీతంగా వాడడం, కంప్రెసర్లు సైతం ఇరుకు సందులోనే బిగించటంతో వాటిపై ఒత్తడి పెరిగి కంప్రెసర్ పేలినట్లు అధికారులు వెల్లడించారు.

# తెలంగాణ రాజ్‌భవన్‌లో చోరీ

## నిందితుడ్ని అరెస్ట్ చేసిన పోలీసులు




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ గవర్నర్ నివాసమైన రాజ్‌భవన్‌లో చోరీ ఘటన కలకలం రేపింది. హైదరాబాద్‌లో ఉన్న రాజభవన్‌లో ఉన్న సుధర్మ భవన్‌లోని నాలుగు హార్డ్ డిస్కులు చోరీ అయ్యాయి. ఈ విషయాన్ని సీసీ ఫుటేజ్ ద్వారా గుర్తించిన రాజ్‌భవన్ అధికారులు పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అవుట్ సోర్సింగ్‌లో పనిచేస్తున్న కంప్యూటర్ హార్డ్‌వేర్ ఇంజినీర్ శ్రీనివాస్ చోరీకి పాల్పడినట్లు గుర్తించి అరెస్టు చేశారు. అతడిని కోర్టులో హాజరుపర్చగా రిమాండ్ విధించినట్లు తెలుస్తోంది. ఈ నెల 14న చోరీ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. హెల్మెట్ ధరించి కంప్యూటర్ రూమ్‌లోకి వచ్చి ఈ దొంగతనం చేసినట్లు తెలుస్తోంది. రాజ్‌భవన్‌లోని సుధర్మ భవన్‌లో మొదటి అంతస్తులో ఉన్న కంప్యూటర్ రూమ్‌లోకి వెళ్లినట్లు సీసీటీవీ ఫుటేజ్ ద్వారా గుర్తించారు. అసలు ఈ హార్డ్ డిస్క్‌లను శ్రీనివాస్ ఎందుకు చోరీ చేశాడు.. దీని వెనుక ఎవరైనా ఉన్నారా అనే అనుమానాలు మొదలయ్యాయి. ఆ హార్డ్ డిస్క్‌లలో కీలకమైన సమాచారం, ముఖ్యమైన ఫైల్స్ ఉన్నట్లు తెలుస్తోంది. నిత్యం హై సెక్యూరిటీతో, సీసీ కెమెరాల నిఘాలో ఉండే రాజ్‌భవన్‌లో చోరీ జరగడం సంచలనంగా మారింది. ఈ దొంగతనానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588